


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**ఎంఎస్ఎంఈ పార్కులతో భారీగా ఉపాధి కల్పన**
- ఆర్థికంగానూ రాష్ట్రం పరిపుష్టం
- మంత్రులు అనగాని, గొట్టిపాటి ఉద్ఘాటన

5

# ఆదాయం పెంపే అంతిమ లక్ష్యం



- లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల
- 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా భవిష్యత్ ప్రణాళికలు
- ఈ ఏడాది రూ.1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యం
- సాంకేతికత వినియోగంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలి
- అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు
- ఆదాయార్జన శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు స్పష్టం

2



*ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.*

## ఉద్యానపంటలే ఆదాయమార్గాలు

- ❑ హార్టీకల్చర్‌తోనే రైతుకు అత్యధిక ఆదాయం
- ❑ ఐదేళ్లలో సాగు రెట్టింపయ్యేలా ప్రణాళికల అమలు
- ❑ 11 ప్రాధాన్య పంటలు -24 క్లస్టర్లుగా అభివృద్ధి
- ❑ త్వరలో డ్రిప్ ఇరిగేషన్‌కు ఆటోమేషన్ పరికరాల ఏర్పాటు
- ❑ పండ్లతోటల రైతులకు సబ్సిడీపై ఫ్రూట్ కవర్ల పంపిణీ
- ❑ హార్టీకల్చర్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

3

## పోర్టు ఆధారిత ఎకానమీకి ప్రణాళిక

- ◆ రాష్ట్రంలో విస్తార సముద్ర తీరం అందుకు అనుకూలం
- ◆ ప్రతి 50 కి.మీ లకు ఒక పోర్ట్ లేదా ఫిషింగ్ హార్బర్ లక్ష్యం
- ◆ దుగరాజపట్నంలో రూ.3,500 కోట్లతో నౌకా నిర్మాణ కేంద్రం
- ◆ పోర్టులు, షిప్పింగ్, వాటర్ వేస్ సమీక్షలో సీఎం చంద్రబాబు

2

## సంయమనం పాటించండి

- ఏపీ భవన్‌లో ఆక్రమణల తొలగింపు ప్రక్రియపై అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్య రథం): ఢిల్లీలోని ఏపీ భవన్ ప్రాంగణంలో ఆక్రమణల తొలగింపు అంశంపై అధికారులతో సీఎం చంద్రబాబు. మాట్లాడారు. 0.37 ఎకరాల్లో ఆక్రమణలను అధికారులు గుర్తించారు. రెండు ప్రార్థనా మందిరాలు ఉన్నాయని.. వాటిని తొలగించాల్సి ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రార్థనా మందిరాల తొలగింపుపై సంయమనం పాటించాలని.. ప్రజల మనోభావాలు దెబ్బతినే చర్యలు తీసుకోవద్దని అధికారులకు చంద్రబాబు సూచించారు. సీఎం సూచనతో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను అధికారులు నిలిపివేశారు.

# త్వరలో రాష్ట్రానికి 91 పెద్ద కంపెనీలు

- అనుమతుల మంజూరులో ఇబ్బందులు రావొద్దు
- ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించండి
- వేగవంతంగా యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలి
- ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యం
- నెలాఖరుకు మన మిత్ర ద్వారా అందుబాటులోకి 400 రకాల సేవలు
- సింగిల్ ప్లాట్‌ఫాం పైకి అన్ని ప్రభుత్వశాఖల యాప్‌లు, జీఓలు
- ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్‌టిజిఎస్ అధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్ ఆదేశాలు

4



**రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిపై మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి**

మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా

4

నుదుటి సిందూరం తుడిచిన వారిని..

## నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం

- మన బలగాల శక్తి, సామర్థ్యాలకు శాల్యూట్
- పాక్‌ను చావుదెబ్బ తీసిన త్రివిధ దళాలు
- ప్రపంచమంతా మార్మోగుతున్న ఆపరేషన్ సిందూర్
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో ప్రధాని మోదీ ఉద్వేగపూరిత ప్రసంగం

15



నైపుణ్యాభివృద్ధి విభాగాల ద్వారా..

## లక్షల సంఖ్యలో ఉద్యోగావకాశాలు

- ◆ జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్
- ◆ సింగిల్ ప్లాట్‌ఫామ్‌గా నైపుణ్యం పోర్టల్
- ◆ ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంటర్ వృత్తివిద్యల బలోపేతంతో ఉద్యోగాల కల్పన
- ◆ లక్ష్యసాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలి
- ◆ నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో మంత్రి లోకేష్ దిశానిర్దేశం



3

## అమరావతికి మరో 10 వేల ఎకరాలు అవసరం

- ల్యాండ్ పూలింగ్‌పై గ్రామసభలు పెట్టి నిర్ణయిస్తాం
- మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేస్తాం
- మంత్రి నారాయణ

6

మరో 16 ఆలయాల్లో

## ప్రతినిత్యం అన్నప్రసాదం

5

- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆలయాల అభివృద్ధి
- ఆగమ పండితుల నిర్ణయాల మేరకే పూజాకైంకర్యాలు
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

సింధూ జలాల ఒప్పందం

## నిలిపివేత కొనసాగుతుంది

- కశ్మీర్‌పై భారత్ వైఖరిలో మార్పులేదు
- పీఓకేను పాక్ ఖాళీ చేయాలన్నదే భారత్ విధానం
- స్పష్టం చేసిన విదేశాంగశాఖ


4

చైతన్యరథం

# ఆదాయం పెంపే అంతిమ లక్ష్యం

- లోతైన అధ్యయనంతోనే రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల
- 30 ఏళ్ల ఫలితాల ఆధారంగా భవిష్యత్ ప్రణాళికలు
- ఈ ఏడాది రూ.1,34,208 కోట్ల ఆదాయం లక్ష్యం
- సాంకేతికత వినియోగంతో పన్ను ఎగవేతలకు చెక్ పెట్టాలి
- అంతర్జాతీయంగా ఎర్రచందనం విక్రయాలకు కమిటీ ఏర్పాటు
- ఆదాయార్జన శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు స్పష్టం





అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ఆదాయం మరింతగా పెంచేందుకు ఉన్న అనుకూలతలు, వేగంగా వృద్ధి చెందడానికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖలన్నీ లోతైన అధ్యయనం చేయాలని.. అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీగా పెరిగేలా చూడాలని అధికారులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు సూచించారు. గడిచిన 30 ఏళ్ల ఆదాయ ఫలితాలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహదం చేస్తాయని అన్నారు. మంగళవా రం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో శాఖలవారీ పురోగతిపై చర్చించారు. మరోవైపు బంగారం అత్యధి కంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ముందున్నప్పటికీ... పన్ను ఆదాయం ఆ స్థాయిలో ఎందుకు లేదో అధికారులు దృష్టి పెట్టా లని... పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవా లన్నారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని... ప్రతిశాఖకు ఏఐ బృందం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. పన్ను చెల్లింపు దారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందించేలా వచ్చే రెండు, మూడు నెలల్లో ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

### మద్యం సరఫరా, అమ్మకాల ట్రాకింగ్

పొరుగు రాష్ట్రాలనుంచి మద్యం అక్రమంగా రాష్ట్రంలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా దగ్గరనుంచి అమ్మకం వరకు... ప్రతీది రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలన్నారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రవాణా శాఖ ఆదాయం పెరుగుతుంటే... ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు తక్కువగా వస్తోందని ముఖ్యమంత్రి నిలదీశారు. దీనికి కారణాలు అన్వేషించి వెంటనే, సరైన విధానాలు అవలంభించి ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. నెలవారీ లక్ష్యాలను అధిగమించేలా ఆదాయార్జన శాఖలు ప్రయత్నించాలని స్పష్టం చేశారు.

### ఎర్రచందనం నిల్వలపై సమగ్ర అధ్యయనం

రాష్ట్రంలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వేల కోట్ల రూపాయల విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంతమని... దీనిని విక్రయించడం ద్వారా పెద్దఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలున్నాయి... వాటి విలువ ఎంత? అనేదానిపై కమిటీ స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

### 29శాతం అధికంగా ఆదాయార్జన లక్ష్యం

వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గనులు, అటవీ.. ఇలా అన్నిరకాల ఆదాయాలు కలిపి 2025-26 సంవత్సరానికి రాష్ట్ర సొంత ఆదాయం రూ.1,34,208 కోట్లు ఆర్జించాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఇది గత ఏడాది కన్నా 29 శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1నుంచి మే 11 వరకు వాణిజ్య పన్నులు, అటవీ ఆదాయంలో తగ్గుదల కనిపించగా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖనుంచి అనూహ్యంగా ఆదాయం పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం మే 11 వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆదాయం గతేడాది కన్నా 26 శాతం తగ్గింది. 2024-25లో ఇదే కాలానికి కేంద్రం నుంచి రూ.17,170 కోట్లు రాగా... ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చిందని అధికారులు వివరించారు.

### కొత్త ఎక్సైజ్ పాలసీతో పెరిగిన ఆదాయం

రాష్ట్రంలో కొత్తగా తీసుకువచ్చిన ఎక్సైజ్ పాలసీతో ఆదాయంలో వృద్ధి నమోదైంది. 2024-25లో రాష్ట్రానికి ఎక్సైజ్ ఆదాయం రూ.28,842 కోట్లు వచ్చింది. ఇది అంతకుముందు ఏడాది కన్నా 14.84 శాతం ఎక్కువ. అయితే దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్నాటకతో పోల్చుకుంటే ఏపీలో ఎక్సైజ్ ఆదాయం ఇప్పటికీ తక్కువగానే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి రూ.2,116 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏడాది మొత్తం ఎక్సైజ్ ద్వారా రూ.33,882 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు అధికారులు వివరించారు.

### హైదరాబాద్‌లేని లోటు పూడ్చుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నుంచే 75 శాతం ఆదాయం వస్తుందని... మనకు అటువంటి అవకాశం లేనందున ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఏడాది కాలంలో తీసుకువచ్చిన పాలసీలను పటిష్టంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత ఆదాయ వనరులు పెంచుకుని తన కాళ్లపై తాను నిలబడాల్సిన అవసరం ఉందని... అప్పుడే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు విరివిగా నిధులు ఖర్చు చేయగలమని సీఎం అన్నారు. కేంద్ర సాయం, అప్పులు అనేది ప్రాథమిక దశలో నిలబడేందుకు మాత్రమే ఉపయోగపడతాయని.... మంచి పనితీరు ద్వారా ఆయా శాఖల్లో ఆదాయం పెరిగే ప్రణాళికలు అమలు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఒకటి రెండు శాఖలు ఏడాది కాలంలో అనుకున్నంత పురోగతి సాధించలేదని.... ఆయా శాఖల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.

# పోర్టు ఆధారిత ఎకానమీకి ప్రణాళిక

- రాష్ట్రంలో విస్తార సముద్ర తీరం అందుకు అనుకూలం
- ప్రతి 50 కి.మీ ఒక పోర్ట్ లేదా ఫిషింగ్ హార్బర్ లక్ష్యం
- దుగరాజపట్నంలో రూ.3,500 కోట్లతో నౌకా నిర్మాణ కేంద్రం
- పోర్టులు, షిప్పింగ్, వాటర్ వేస్ సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): సుదీర్ఘ సముద్ర తీరం ద్వారా రాష్ట్రంలో పోర్ట్ ఆధారిత ఎకానమీని సాధించేందుకు ప్రణాళికతో పని చేస్తున్నామని సీఎం చంద్రబాబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో 1000 కి.మీ పైగావున్న సముద్ర తీరాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని మారిటైం ప్రాజెక్టులు నెలకొల్పుతామని సీఎం అన్నారు. రాష్ట్రంలో తీర ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టులు, పోర్టులపై సీఎం సచివాలయంలో సమీక్ష చేశారు. కేంద్ర ప్రభుత్వ పోర్టులు, షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ సెక్రటరీ టికె రామచంద్రన్‌తో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర అధికారులు సమీక్షకు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మాణం అవుతున్న పోర్టుల స్థితిగతులపై చర్చించారు. తీరప్రాంతంలో ప్రతి 50 కి.మీ ఒక పోర్ట్ లేదా ఒక ఫిషింగ్ హార్బర్ నిర్మించాలనే ఆలోచనతో తాము ఉన్నామని సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో నెల్లూరు జిల్లా దుగరాజపట్నంలో పోర్ట్, ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు నాడు కేంద్రం అంగీకరించింది. కొత్త జిల్లా ఏర్పాటుతో తిరుపతి జిల్లా పరిధిలోకి వచ్చిన దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు అంశంపై వారితో చర్చించారు. ఇనిషియల్ ఫీజిబులిటీ రిపోర్ట్ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2 వేల ఎకరాల్లో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించారు. దుగరాజపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల క్లస్టర్, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్‌తో కలిపి అభివృద్ధి చేస్తారు. 4 డ్రై డాక్‌లు, అవుట్ ఫిటింగ్ జెట్టీలు, షిప్ లిఫ్ట్ సౌకర్యం కలిగిన నౌకా నిర్మాణ కేంద్రం ఇక్కడ వస్తుంది. షిప్ బిల్డింగ్ పరిశ్రమకు 1000 ఎకరాలు, అనుబంధ పరిశ్రమలకు మరో 1000 ఎకరాలు భూమి అవసరం ఉంటుంది. ఈ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్రం దాదాపు రూ.3,500 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపడుతుంది. భూసేకరణతోపాటు పరిశ్రమకు అనువైన ప్రాంతంగా దీన్ని తీర్చిదిద్దుతారు. తరువాత స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పివీ) ఏర్పాటు చేసి ప్రపంచస్థాయి సంస్థలను ఆహ్వానించి ఇక్కడ షిప్ బిల్డింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తారు. నౌకా నిర్మాణ కేంద్రం ద్వారా దాదాపు రూ.26 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. ప్రత్యక్షంగా 5 వేలమందికి, పరోక్షంగా 30 వేలమందికి ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ది చేకూరుతుంది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. దీనికి అవసరమైన కార్యాచరణ వెంటనే సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ పోర్టులో మరింత చౌకగా సరుకు రవాణాకు అవకాశం కల్పించాలని సీఎం కేంద్ర అధికారులను కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో క్రూయిజ్ టూరిజం ప్రాజెక్టులకు ఉన్న అవకాశాలను కూడా సమావేశంలో అధికారులు వివరించారు. పోలవరం, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాంతాల్లో రివర్ క్రూయిజ్ సర్క్యూట్స్‌ను అభివృద్ధి చేసే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. సమీక్షలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డితోపాటు అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఉద్యానపంటలే ఆదాయమార్గాలు

- హార్టీకల్చర్‌తోనే రైతుకు అత్యధిక ఆదాయం
- ఐదేళ్లలో సాగు రెట్టింపయ్యేలా ప్రణాళికల అమలు
- 11 ప్రాధాన్య పంటలు 24 క్లస్టర్లుగా అభివృద్ధి
- త్వరలో డ్రిప్ ఇరిగేషన్‌కు ఆటోమెషీన్ పరికరాల ఏర్పాటు
- పండ్లతోటల రైతులకు సబ్సిడీపై ఫ్రూట్ కవర్ల పంపిణీ
- హార్టీకల్చర్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి





అమరావతి (చైతన్య రథం): గోదావరి, కృష్ణా డెల్టా వినా రాష్ట్రంలో మిగిలిన అన్ని ప్రాంతాల్లోనూ హార్టికల్చర్ సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని... రైతుకు ఎకరాకు ఏడాదికి కనీసం లక్ష రూపాయలు ఆదాయం ఆర్జించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం సచివాలయంలో హార్టీకల్చర్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. మిరప, అరటి, మామిడి, ఆయిల్ పామ్, కోకో, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి, కాఫీ, కొబ్బరి, టొమాటో, ఉల్లి.. ఈ 11 ప్రాధాన్య పంటలతో రాష్ట్రంలో 24 క్లస్టర్లు ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటు అందించాలని సూచించారు.

### లక్ష ఎకరాల్లో కోకో సాగుకు చర్యలు

'ప్రస్తుతం రాష్ట్రంలో 18.23 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యానవన సాగును, వచ్చే ఐదేళ్లలో రెట్టింపు చేయాలి. ఆయిల్ పామ్, కోకో, కొబ్బరి పంటల డిమాండ్ దృష్ట్యా రైతులకు ఈ పంటల సాగు విషయంలో అవగాహన కల్పించాలి. ప్రపంచంలో కోకో సాగులో 1శాతం కన్నా తక్కువగా మన దేశంలో సాగవుతోంది. ప్రపంచ మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకునేలా లక్ష ఎకరాల్లో కోకో సాగు చేసేలా చూడాలి. కోకో పంట కోసిన తర్వాత నాణ్యత విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకునేలా శిక్షణ ఇవ్వాలి. అలాగే వీటికి అనుబంధంగా చిన్నతరహాలో ప్రాసెసింగ్ యూనిట్లు రైతులే నెలకొల్పేలా చేస్తే మరింత ఆదాయానికి అవకాశం ఉంటుంది. రైతులు పండించే పంటలకు అధిక విలువ తీసుకురావడంపై దృష్టి పెట్టాలి' అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత

'మైక్రో ఇరిగేషన్‌కు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీని రాష్ట్రంలో రైతులు వినియోగించుకునేలా చూడాలి. ఎస్సీ, ఎస్టీ, చిన్న రైతులకు డ్రిప్ ఇరిగేషన్‌లో ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే ఇప్పటికే రైతులు ఏర్పాటు చేసుకున్న డ్రిప్ ఇరిగేషన్‌కు ఆటోమెషిన్ పరికరాలు అమర్చాలి. దీని ద్వారా నీరు, ఎరువులు ఆదా అవుతాయనే విషయం రైతులకు తెలియజేయాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

### ఫ్రూట్ కవర్ల పంపిణీతో ఉత్తమ ఫలితాలు

మరోవైపు ఉద్యానవన రంగానికి ఉన్న అవకాశాలను వివరిస్తూ ప్రతి నెలా అన్ని జిల్లాల్లో కాంక్లేవ్‌లు నిర్వహిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అలాగే 10 వేల హెక్టార్లలో పండ్ల సాగు చేస్తున్న రైతులకు రూ.32 కోట్ల వ్యయంతో ఫ్రూట్ కవర్లు సబ్సిడీపై అందించామని, దీంతో రైతులకు రూ.120కోట్లు అదనంగా ఆదాయం వచ్చిందన్నారు. సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, అగ్రికల్చర్ మిషన్ కార్పొరేషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి విభాగాల ద్వారా..

# లక్షల సంఖ్యలో ఉద్యోగావకాశాలు

- జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్
- సింగిల్ ప్లాట్ ఫామ్‌గా నైపుణ్యం పోర్టల్
- ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంటర్ వృత్తి విద్యల బలోపేతంతో ఉద్యోగాల కల్పన
- లక్ష్యసాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలి
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం





ఉండవల్లి (చైతన్యరథం): నైపుణ్యాభివృద్ధి విభాగాల ద్వారా రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో లక్షల సంఖ్యలో ఉద్యోగ అవకాశాల కల్పనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖపై అధికారులతో మంగళవారం మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. నైపుణ్యాభివృద్ధి శాఖలోని స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, న్యాక్, సీడాప్, ఓంక్యాప్ విభాగాలు కలిసికట్టుగా పనిచేసి యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించారు. నైపుణ్యం పోర్టల్‌ను సింగిల్ ప్లాట్ ఫామ్‌గా తీర్చిదిద్ది.. యువత, పరిశ్రమలను అనుసంధానపరిచే విధంగా సమర్థవంతంగా రూపొందించాలన్నారు. నైపుణ్య శిక్షణ.. తద్వారా జరిగే ఉద్యోగ కల్పనను రంగాల వారీగా ట్రాక్ చేయాలని చెప్పారు.

### జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్

కర్నూలును రెన్యువబుల్ ఎనర్జీ కేంద్రంగా.. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్ మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా రూపొందిస్తాం. గోదావరి జిల్లాలను ఆక్వా హబ్‌గా మారుస్తాం. అనంతపురం జిల్లాను ఆటోమొబైల్ మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం. ప్రకాశం జిల్లాను బయోఫ్యూయల్ హబ్‌గా మారుస్తాం. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆయా కోర్సుల్లో యువతకు నైపుణ్య శిక్షణ అందించాలి. ఏపీలో భోగాపురం ఎయిర్ పోర్ట్, రాజధాని అమరావతి నిర్మాణం, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ రావడం వల్లే కలిగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా యువతకు శిక్షణ ఇవ్వాలి. ఇందులో ముఖ్యంగా న్యాక్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణరంగ నైపుణ్యాలను అందించే విధంగా కోర్సులు రూపొందించాలని ఆదేశించారు. ఐటీలో వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. భవిష్యత్‌లో విమానయాన రంగం, ఆక్వా, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్, కంప్రెస్డ్ బయోగ్యాస్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉంటాయి. ప్రస్తుతం ఏసీ మెకానిక్‌లు, లిఫ్ట్ ఆపరేటర్లు, సోలార్ టెక్నీషియన్ల కొరత ఉంది. అధికారులు ఆయా రంగాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనపై దృష్టి కేంద్రీకరించాలి. జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

### ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంటర్ వృత్తి విద్యల బలోపేతం

ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంటర్ వృత్తి విద్యల బలోపేతానికి పేరెన్నికగన్న పరిశ్రమల ద్వారా కరిక్యులమ్‌ను రూపొందించి.. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్‌ను అందించడం ద్వారా ఉద్యోగాల కల్పనకు కృషిచేయాలి. ఇంటర్‌తో పాటు ఇంజనీరింగ్ కరిక్యులమ్‌ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు. పాఠశాల మధ్యలోనే చదువు నిలిపివేసిన ప్రతిఒక్కరిని ట్రాక్ చేసి, వారు కోరుకున్న విధంగా నైపుణ్య శిక్షణను అందించి నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ ప్రకారం మరిన్ని ఉపాధి అవకాశాలు పొందే విధంగా కోర్సులు రూపొందించాలని ఆదేశించారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు ఫైనాన్షియల్ లిటరసీ, వ్యవసాయం, ఇతర వృత్తుల పట్ల అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే కాలేజీ, యూనివర్సిటీ స్థాయిల్లోనే విద్యార్థులకు తగిన నైపుణ్యాలను అందించి ఉద్యోగాలు పొందే సామర్థ్యాన్ని పెంపొందించాలని ఆదేశించారు.

సమావేశంలో సీడాప్, ఓమ్ క్యాప్, న్యాక్ విభాగాలపైనా సమగ్రంగా సమీక్షించారు. ఆయా విభాగాలు ప్రతి ఏడాది అందించవలసిన ఉద్యోగ కల్పన లక్ష్యాలను, ఇతర కేపీఐ(కీ ఫెర్ఫార్మింగ్ ఇండికేటర్స్)ను రూపొందించాలని సూచించారు. సీడాప్ ద్వారా కల్పించే రెసిడెన్షియల్ ట్రైనింగ్‌ల్లో నాణ్యతను పాటిస్తూ థర్డ్ పార్టీ సర్టిఫికేషన్‌ను తప్పనిసరి చేసి వందశాతం ఉద్యోగాల కల్పన సాధించాలని ఆదేశించారు. అదేవిధంగా ఓమ్ క్యాప్ ద్వారా విదేశాల్లో ఉద్యోగ అవకాశాల పట్ల యువతకు అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి, సీడాప్ సీఈవో నారాయణ స్వామి, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాష్ట్రానికి 91 పెద్ద కంపెనీలు

- అనుమతుల మంజూరులో ఇబ్బందులు రావొద్దు
- ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించండి
- వేగవంతంగా యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలి
- ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యం
- నెలాఖరుకు మన మిత్ర ద్వారా అందుబాటులోకి 400 రకాల సేవలు
- సింగిల్ ప్లాట్‌ఫాం పైకి అన్ని ప్రభుత్వశాఖల యాప్‌లు, జీఓలు
- ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్‌టిజిఎస్ అధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్ ఆదేశాలు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కొత్తగా తమ సంస్థలను ఏర్పాటుచేయడానికి ముందుకు వచ్చిన పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేసేందుకు ప్రతి కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటి హబ్‌గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షిస్తూ ఇప్పటివరకు 91 ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయి, వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటుచేసేలా సంబంధిత కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఐటి, ఎలక్ట్రానిక్స్ ఉద్యోగాలు కీలకపాత్ర పోషిస్తాయి, రాబోయే అయిదేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. ఐటి కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలను వెంటనే చెల్లించండి. రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ ఎక్విప్‌మెంట్‌ను ఆధునీకరించండి. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాట్లను వేగవంతం చేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

**పౌరసేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్‌లో..**

ప్రభుత్వానికి సంబంధించిన పౌరసేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులో ఉంచాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రస్తుతం 317 రకాల సేవలు మనమిత్ర యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. నెలాఖరుకు 400రకాల సేవలకు విస్తరించండి. రెవిన్యూశాఖతో పాటు వివిధ రకాల సేవల సమయాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి సర్టిఫికెట్ బ్లాక్ చెయిన్, క్యూఆర్ కోడ్‌తో నిర్ధారించుకునేలా టెక్నాలజీతో అనుసంధానం చేయాలి.

మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయితీల్లో పన్నుల బకాయిల వివరాలు వాట్సాప్‌లో వచ్చేలా ఏర్పాట్లు చేయాలి, బకాయిలకు సంబంధించి ఎప్పటికప్పుడు అలర్ట్ మెసేజ్‌లు పంపేలా చూడాలి. ఆర్‌టిజిఎస్‌కు సంబంధించి డేటా పాయింట్లు, కెపిఐలను ఇంటిగ్రేట్ చేయాలి. భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాధాన్య పథకాలనకు సంబంధించి రియల్ టైమ్ సమాచారాన్ని ఆర్‌టిజిఎస్ లో పొందుపర్చాలి. సచివాలయం నుంచి గ్రామస్థాయి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌ను అనుసంధానం చేయండి. తుపానులు, వరదలు, పిడుగులు పడటం వంటి వాతావరణ సమాచారాన్ని రియల్ టైమ్‌లో అందించేలా చర్యలు తీసుకోండి. జూన్ 9,10 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయండి. వివిధ శాఖలకు సంబంధించి సమాచారాన్ని అంతటినీ ఏకీకృతం చేసి ఒక వెబ్ సైట్‌లో పొందుపర్చి ఏఐ ఎనేబుల్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత సరళతరం చేసేలా చర్యలు చేపట్టాలి. వివిధ రకాల చిరు వ్యాపారాలు, చిన్న పరిశ్రమలకు సంబంధించి సింగిల్ సర్టిఫికేషన్ ఉండేలా క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అనుసంధానించాలి. ప్రభుత్వానికి సంబంధించి అన్నిరకాల జిఓలు, యాప్‌లను సింగిల్ ప్లాట్ ఫాంపైకి తెచ్చి ఒకే వెబ్ సైట్‌లో అందుబాటులోకి తేవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటి అండ్ సి సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ ఎండి సూర్యతేజ్, ఆర్ టిజిఎస్ సిఇఓ ప్రకార్ జైన్ తదితరులు పాల్గొన్నారు

## సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుంది

- కశ్మీర్‌పై భారత్ వైఖరిలో మార్పులేదు
- మధ్యవర్తిత్వాన్ని అంగీకరించేది లేదు
- పీఓకేను పాక్ ఖాళీ చేయాలన్నదే భారత్ విధానం
- స్పష్టం చేసిన విదేశాంగశాఖ

న్యూఢిల్లీ: సీమాంతర ఉగ్రవాదానికి పాక్ మద్దతు నిలిపివేసే వరకు సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని, జమ్మూకశ్మీర్ విషయంలో భారత్ విధానంలో ఎటువంటి మార్పు లేదని భారత్ స్పష్టం చేసింది. ఉగ్రవాదాన్ని పెంచిపోషించిన పాకిస్థాన్ పర్యవసానాలను ఎదుర్కోక తప్పదని తేల్చిచెప్పింది. భారత్‌లో పాటు ప్రపంచ దేశాల్లోని అమాయకులెందరినో ఈ ఉగ్రవాదులు బలితీసుకున్నారని పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్ ధీర్ వైశ్వాల్ మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు.

జమ్మూ కశ్మీర్ విషయంలో భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తెలిపింది. ద్వైపాక్షిక చర్చలు తప్ప ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని భారత్ అంగీకరించదని స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను పాక్ ఖాళీ చేయాలన్నదే భారత్ విధానమని కుండబద్దలు కొట్టారు. ద్వైపాక్షిక విధానంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రణ్‌ధీర్ జైస్వాల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

కాల్పుల విరమణపై మా వైఖరి సుస్పష్టం. ప్రపంచ దేశాల నుంచి సంప్రదింపులు జరిపిన వారితోనూ ఇదే విషయాన్ని చెప్పాం. ఉగ్రవాదులను అణచివేయడమే భారత్ ప్రాథమిక లక్ష్యం. కేవలం ఉగ్రస్థావరాలపైనే భారత్ దాడి చేసింది. దీంతో పాక్ దుస్సాహసానికి దిగింది. ప్రతిచర్యగానే భారత్ దాడులు చేసింది. వాళ్లు కాల్పులు నిలిపివేస్తే భారత్ దాడులు ఆపేస్తుంది. ఇదే విషయాన్ని ప్రపంచదేశాలకు చెప్పాం. మేము చెప్పిన విషయాన్ని ప్రపంచ దేశాల నాయకులు పాక్‌కు చెప్పి ఉంటారు. భారత్ చెప్పిన విషయాన్ని పాక్ పెడచెవిన పెట్టిందని జైశ్వాల్ పేర్కొన్నారు.



**వాణిజ్యం ప్రస్తావనే రాలేదు...**

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ తాను మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వాదనను భారత్ మరోసారి తోసిపుచ్చింది. ఆపరేషన్ సిందూర్ మొదలైనప్పటి నుంచి ఈ నెల 10వరకు జరిగిన సైనిక చర్యలపై భారత్-అమెరికా మధ్య చర్చలు జరిగాయి. యుద్ధ వాతావరణంపైనే చర్చలు జరిగాయి తప్ప వాణిజ్య అంశాలు ప్రస్తావనకు రాలేదు. ద్వైపాక్షిక చర్చలు తప్ప ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని భారత్ అంగీకరించదు. కాల్పుల విరమణకు సంబంధించి ఇరుదేశాల మధ్య డీజీఎంవోల స్థాయిలోనే చర్చలు జరిగాయి. వీటి వివరాలను ఇప్పటికే తెలియజేశామని విదేశాంగశాఖ వెల్లడించింది. కాల్పుల విరమణకు ఎవరు ఎవరికి ఫోన్ చేశారనేది ప్రపంచమంతా గుర్తించింది. కాల్పుల విరమణ ప్రతిపాదన పాకిస్థాన్ నుంచే వచ్చింది. 10వ తేదీన పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ నుంచి ఫోన్ వచ్చింది. ఆ భేటీలో కాల్పుల విరమణపై నిర్ణయం తీసుకున్నామని జైశ్వాల్ తెలిపారు.

పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన టీఆర్ఎఫ్.. లష్కరే తొయ్యబా అనుబంధ సంస్థ అని తెలిపారు. దీనిపై అంతర్జాతీయంగా నిషేధం విధించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిపై మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా**



అమరావతి (చైతన్యరథం): పల్నాడు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యవసాయ కూలీలు దుర్మరణం పాలవడం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాల అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

వినుకొండ మండలం శివాపురం వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వ్యవసాయ కూలీలను తరలిస్తున్న బొప్పాయి కాయల లోడు ఉన్న మినీ ట్రాలీని ఎదురుగా వస్తున్న లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మొదట ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్రంగా గాయపడిన మరో ముగ్గురిని ఆస్పత్రికి తీసుకెళ్తున్న సమయంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన గ్రామస్తులు, స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఈ ప్రమాదం మంగళవారం ఉదయం జరిగింది. మృతులు ప్రకాశం జిల్లాలోని ఎర్రకొండపాలెం మండలం గడ్డమీద పల్లికి చెందిన వారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. మృతులంతా ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాద చాయలు అలుముకున్నాయి.

# మరో 16 ఆలయాల్లో ప్రతినిత్యం అన్నప్రసాదం

- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆలయాల అభివృద్ధి
- ఆగమ పండితుల నిర్ణయాల మేరకే పూజాకైంకర్యాలు
- రుచి, శుచితో అన్నప్రసాదం అందించడానికి చర్యలు
- ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, భక్తుల భద్రతకు పెద్దపీట
- అన్ని ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ
- ప్రతి ఆలయంలోనూ భక్తులు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో మరో 16 ప్రముఖ ఆలయాల్లో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మంగళవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఇటీవల దేవాదాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశం వివరాలు, సీఎం ఆదేశాల మేరకు దేవాదాయశాఖలో అమలుచేస్తున్న కార్యక్రమాలను మంత్రి వివరించారు.

ఆలయాల్లో అన్న ప్రసాదం పూర్తిస్థాయిలో జరగాలని, రోజువారీగా మెనూ తయారు చేయాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు వండాలని, భక్తులకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రధానమైన ఏడు ఆలయాలలో అన్న ప్రసాద వితరణ ఇప్పటికే జరుగుతోందని, మరో 16 ప్రముఖ దేవాలయాలలో కూడా అన్న ప్రసాదం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఈ మేరకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి ఆనం చెప్పారు. అన్న ప్రసాదం వితరణ కోసం ఎంత ఖర్చవుతుందనే వివరాలు సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఒకటి రెండురోజులు మాత్రమే తెరిచే ఆలయాలు కొన్ని వున్నాయని, అందులో కందుకూరు సమీపంలోని మాలకొండ లక్ష్మీనరసింహా ఆలయం ఒకటిగా మంత్రి చెప్పారు. మాలకొండలో ఇప్పటికే ప్రతి శనివారం అన్నదానం అందిస్తున్నప్పటికీ ఇకనుంచి ఒక ప్రత్యేక కార్యక్రమంగా అన్నప్రసాదాన్ని భక్తులకు అందిస్తామని మంత్రి చెప్పారు.

### ఆగమపండితుల ఆధ్వర్యంలోనే..

ప్రతి దేవాలయంలో పూజా కార్యక్రమాలు ఆగమపండితుల ఆధ్వర్యంలోనే జరగాలని, ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఉండకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు అన్ని ఆలయాల్లో ఆగమ పండితుల నిర్ణయాల మేరకు పూజాకైంకర్యాలు చేపడుతున్నట్లు మంత్రి ఆనం చెప్పారు. రాష్ట్రంలో ప్రధానంగా నాలుగు రకాల దేవాలయాలు ఉన్నాయని, ఆలయాలకు వచ్చేటువంటి వార్షిక ఆదాయాన్ని బట్టి ఆలయాలను కేటగిరీలుగా విభజించామన్నారు. 6ఏ కేటగిరీలో ఉన్న 169 ఆలయాల్లో ఆ ఆలయాల ఆదాయ వనరుల మేరకు, ఆదాయ వనరులు అధికంగా ఉన్న 22 ఆలయాల్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలు జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. భక్తుల భద్రత కోసం ప్రముఖ ఆలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం చెప్పారు.

### ఆధ్యాత్మికత భావన ఉట్టిపడేలా..

ప్రతి ఆలయంలో ఆధ్యాత్మికత భావన ఉట్టిపడేలా అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు ఆలయాల్లో శాస్త్రోక్తంగా పూజాకార్యక్రమాలు జరిగేలా, ప్రతిరోజూ తెల్లవారుజామునుంచే ఆలయాల్లో ఓంకారనాదం, మంత్రోచ్ఛరణలు వినిపించేలా, ఆలయ పరిసరాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేసేలా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు.

### అద్భుతంగా శ్రీశైల క్షేత్రం అభివృద్ధి

ప్రముఖ శక్తిపీఠం, జ్యోతిర్లింగమైన శ్రీశైలం ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని, ఈ ప్రముఖ శైవ క్షేత్రానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అలాగే శ్రీశైలం దేవస్థాన అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. శ్రీశైలంలో అటవీశాఖకు, దేవాదాయ శాఖకు మధ్య భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అతి త్వరలో సమావేశం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం శ్రీశైలం దేవస్థానాన్ని తీర్చిదిద్దనున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రముఖ ఆలయాలు, శైవక్షేత్రాలతో పాటు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు, సూచనలు పాటిస్తూ దేవాదాయశాఖ అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, ప్రతి ఆలయంలోనూ భక్తులకు సంతృప్తికరంగా దర్శన, వసతి ఏర్పాట్లు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరించారు.

# ఎంఎస్ఎంఈ పార్కులతో భారీగా ఉపాధి కల్పన

- ఆర్థికంగానూ రాష్ట్రం పరిపుష్టం
- ఇంటికో పారిశ్రామిక వేత్త.. ఆలోచన సాకారం
- మంత్రులు అనగాని, గొట్టిపాటి ఉద్ఘాటన
- పెద్దాపురం నియోజకవర్గంలో రూ.13 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్క్‌కు శంకుస్థాపన



పెద్దాపురం (చైతన్యరథం): రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించటమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక ఏడీబీ రోడ్డు వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో రూ.13 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్క్‌కు మంగళవారం పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్పతో కలిసి మంత్రులు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు భవిష్యత్తు తరాల కోసం ఆలోచించే నాయకుడన్నారు. ఉపాధి కల్పనతో పాటు ఆర్థికంగా రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపేందుకు.. ప్రతి కుటుంబంనుంచి ఒక పారిశ్రామిక వేత్త.. అనే నినాదాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చారన్నారు. దీనిని సాకారం చేయడం కోసమే ప్రతి నియోజకవర్గంలోనూ ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో ప్రతి ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి అని చంద్రబాబు పిలుపునిస్తే చాలా మంది ఎగతాళి చేశారని కానీ, ఆ ఫలితాలను మనం గత 20 ఏళ్లలో చూశామన్నారు. విజన్-2047 ద్వారా స్వర్ణాంధ్ర సాధించాలంటే పారిశ్రామిక రంగంలోనూ ప్రగతి చాలా అవసరం అన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు కారణంగా ఉపాధి కల్పన జరగడమే కాకుండా ఆర్థికంగానూ రాష్ట్రం పరిపుష్టం అవుతుందన్నారు. పారిశ్రామిక వేత్తలుగా మారే యువతను ప్రోత్సహించేందుకు పెట్టుబడి నిధిలో, విద్యుత్ బిల్లుల్లో, అనేక అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలు అందిస్తోందని మంత్రి అనగాని తెలిపారు.


### పారిశ్రామికాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి: మంత్రి గొట్టిపాటి

మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. భారతదేశం ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉందన్నారు. వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ మేకిన్ ఇండియా పిలుపు మేరకు స్థానికంగానే పరిశ్రమ స్థాపించి పదిమంది యువతకు ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ఎంఎస్ఎంఈ పార్కుల నిర్మాణం చేపడుతోందని తెలిపారు.

పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ పెద్దాపురంలో 29 ఎకరాల విస్తీర్ణంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పార్కు ద్వారా 5వేల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే ఎంఎస్ఎంఈ పార్కుల్లో పెద్దాపురం నియోజకవర్గంలో ఏర్పాటు చేసే పార్కు అతిపెద్దదన్నారు. సుమారుగా 29 ఎకరాల్లో రూ.13కోట్ల వ్యయంతో ఈ పార్కు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ పార్కును ప్లాట్లుగా విభజించి పరిశ్రమ స్థాపనకు అవసరమైన రోడ్లు, విద్యుత్, నీరు వంటి ఇతర వసతులన్నీ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న సంవత్సర కాలంలో నిర్మాణ పనులు పూర్తి చేసి ఈ పార్కును అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, పెద్దాపురం ఆర్డీవో కె.శ్రీరమణి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎం.రమణారెడ్డి, డీఎల్డీవో కెఎన్వీ.ప్రసాద్‌రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్యం కేసు కీలక నిందితుడు గోవిందప్ప బాలాజీ అరెస్ట్



అమరావతి (చైతన్యరథం): ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న బాలాజీ గోవిందప్పను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో మైసూరులో ఆయన్ను అరెస్ట్ చేసి విజయవాడకు తరలిస్తున్నారు. గోవిందప్ప భారతీ సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో విచారణకు హాజరుకావాలంటూ గోవిందప్పతో పాటు సీఎంవో మాజీ కార్యదర్శి ధనుంజయరెడ్డి, మాజీ సీఎం జగన్ ఓఎస్టీ కృష్ణమోహన్‌రెడ్డికి మూడురోజుల క్రితం సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ ముగ్గురినీ విజయవాడ కమిషనరేట్‌లోని సిట్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. అయితే ఈ ముగ్గురూ నోటీసులను బేఖాతరు చేస్తూ విచారణకు గైర్హాజరయ్యారు. ఇప్పటికే వీరి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. సుప్రీంకోర్టు సైతం అరెస్టు నుంచి వీరికి మధ్యంతర రక్షణ ఇవ్వడానికి నిరాకరించింది. జగన్‌కు బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు. 'మద్యం' సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూలు చేయడం, ఆ సొమ్మును దొల్ల కంపెనీలకు మళ్లించడంలో కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పలతో పాటు ధనుంజయరెడ్డి పాత్ర కూడా ఉంది. ముడుపులుగా ఎంత మొత్తం చెల్లించాలనేదానిపై ఈ ముగ్గురూ తరచూ హైదరాబాద్, తాడేపల్లిలో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశమయ్యేవారని సిట్ ఇప్పటికే తేల్చింది. మద్యం ముడుపుల సొమ్మును రాజ్ కసిరెడ్డి వీరికి చేరవేస్తే.. వీరు దాన్ని జగన్‌కు అందజేసేవారని ఇప్పటివరకూ ఈ కేసులో అరెస్టయిన నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్టుల్లో సిట్ ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో మైసూరులో బాలాజీ గోవిందప్పను సిట్ అరెస్ట్ చేసింది.

# ఏడాదిలో అధికారుల కోసం 4 వేల గృహాలు

- ❑ రెండున్నరేళ్లలో ట్రంక్ రోడ్లు..లేఅవుట్ రోడ్లు
- ❑ మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేస్తాం
- ❑ అమరావతికి మరో 10 వేల ఎకరాలు అవసరం
- ❑ ల్యాండ్ పూలింగ్‌పై గ్రామసభలు పెట్టి నిర్ణయిస్తాం
- ❑ క్రెడాయ్‌కు ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుంది
- ❑ పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ
- ❑ క్రెడాయ్ సభ్యుల ప్రమాణస్వీకారోత్సవానికి హాజరు




విజయవాడ(చైతన్యరథం): అమరావతిలో అధికారుల కోసం 4 వేల ఇళ్లు ఏడాదిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. అధికారులంతా అక్కడే నివాసం ఉండేలా అన్ని వసతు లు కల్పిస్తామని వివరించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేష న్ (సీఆర్‌డీఏఐ) సభ్యుల ప్రమాణ స్వీకారం మంగళవారం నగరంలోని కార్యాలయంలో జరిగింది. మంత్రి నారాయణతో పాటు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కేసినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోండా ఉమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా యణ మాట్లాడుతూ ఏడాదిన్నరలో అమరావతిలో ట్రంక్ రోడ్లు, రెండేళ్లలో లే అవుట్ రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపా రు. అమరావతికి మొత్తంగా మరో పది వేల ఎకరాలు కావాల్సి ఉందని చెప్పారు. అమ రావతిలో కాలుష్యం లేని పరిశ్రమల కోసం 2500 ఎకరాలు సమకూర్చాలని సీఎం ఆదేశించారు. స్పోర్ట్స్ సిటీ కోసం మరో 2500, అంతర్జాతీయ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు కావాలి. ల్యాండ్ పూలింగ్ అయితే రైతులకు నష్టం ఉండదని ప్రజాప్రతినిధులు సూచించారు. ల్యాండ్ పూలింగ్ అయితే ప్రభుత్వానికి 20 శాతం మాత్రమే మిగులు తుంది. ఏ విధానం అమలు చేయాలో గ్రామసభలు పెట్టి నిర్ణయించాలని స్థానిక ప్రజా ప్రతినిధులను ఆదేశించినట్లు వివరించారు. క్రెడాయ్ వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం ఎలా ఉందో అందరికీ తెలుసు. పది లక్షల కోట్లు అప్పు నెత్తిన వేసి పోయిందని సీఎం చెప్పారు. అభివృద్ధి ఉన్నప్పుడే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. అభివృద్ధి, సంక్షేమం అనేవి రాష్ట్రానికి రెండు కళ్లు లాంటివి. రియల్ ఎస్టేట్ వల్ల అనుబంధ రంగాల్లో ఎంతోమందికి ఉపాధి లభిస్తుం ది. ఇతర రాష్ట్రాల్లో జీవోలు చూసి క్రెడాయ్ వారు అడిగిన వాటిలో మెజారిటీ వాటిని అమలు చేశాం. రాష్ట్రంలో మూడు మున్సిపాలిటీల్లో ప్రతి ఇంటికి ఇచ్చిన పర్మిషన్లు స్టడీ చేయాలని నిర్ణయించాం. నెల్లూరు జిల్లా కావలిని ప్రయోగాత్మకంగా పరిశీలన చేస్తు న్నాం. ప్లాన్‌కు, కట్టిన నిర్మాణానికి ఎంతమేర ఉల్లంఘనలు ఉన్నాయే పరిశీలన జరుగు తోంది. కావలిలో నిర్మాణాల్లో 75 శాతం ఉల్లంఘనలు ఉన్నట్లు తేలిందన్నారు. నెల్లూరు ఉడా పరిధిలో ప్రస్తుతం ఉల్లంఘనలపై పరిశీలన జరుగుతోందని.. బిల్డర్స్‌కు ఇబ్బందు లు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

### రాష్ట్రంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌లు

## ప్రాధాన్యతా క్రమంలో ఏర్పాటు చేస్తాం

***విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్***



పెద్దాపురం (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లను అవసరం ఉన్నచోట ప్రాధాన్యతా క్రమంలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్ల కోట మండలం అచ్చంపేట గ్రామంలో రూ.304 లక్షలతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేం ద్రానికి మంగళవారం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప, కౌడా చైర్మన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి మంత్రి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గొట్టిపాటి మాట్లాడుతూ చినరాజప్ప నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం యువ పారిశ్రామికవేత్తలకు విస్తృత అవకాశాలు కల్పిస్తుందని, అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 175 ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖాళీ స్థలాలను జగన్ కబ్జా చేస్తే కూటమి ప్రభు త్వం పారిశ్రామిక వాడలను నిర్మిస్తుందని తెలిపారు. జగన్ అధికారాన్ని స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటే..కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలందరూ సంతోషంగా స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఏటా విద్యుత్ వినియోగం ఆరు నుంచి ఎని మిది శాతం పెరుగుతుందని, రాష్ట్రంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలకు 24 గంటలు, వ్యవసా యానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. పెద్దాపురం నియో జకవర్గంలో గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కార నిమిత్తం ఎమ్మెల్యే చినరాజప్ప తన దృష్టికి తీసుకువచ్చిన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, ఏపీఈ పీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ఇరిగేషన్ రంగంలో..

## గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తున్నాం

- ప్రాజెక్ట్ నిర్వహణ, కాలువల పనులపై దృష్టి
- మీడియాతో జలవనరుల మంత్రి నిమ్మల



అమరావతి (చైతన్యరథం): వందల, వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు నిర్మిస్తే గత వైసీపీ ప్రభుత్వం సరైన నిర్వహణ కూడా చేయకుండా గాలికి వదిలేసిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. మంగళవారం మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. ఇరిగేషన్ పనుల నిర్వహణ, మరమ్మతుల కోసం సీఎం చంద్రబాబు రూ.344 కోట్లు నిధులు మంజూరు చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత వంటి అత్యవసర పనుల కోసం రూ.10లక్షలు దాటితే, కాలయాపన చేయకుండా, 7 రోజుల్లోనే పనులు పూర్తయ్యేలా, షార్ట్ టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించామన్నారు. రూ.10లక్షల్లోపు ఉన్న పనులను సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కనీసం కాలువల్లో తట్ట మట్టి కూడా తీయకపోగా, షట్టర్లు, డోర్లు, గేట్లకు మరమ్మతులు చేయలేదని, గ్రీజు కూడా పెట్టలేదని మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత జగన్ ప్రభుత్వం తప్పిదాలను తమ ప్రభుత్వం సరిచేసుకుంటూ, ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూన్‌లో రూ.90 కోట్లతోనూ, సెప్టెంబర్‌లో అత్యవసర పనులకు గానూ రూ.326 కోట్లతో నిర్వహణ పనులు చేశామని అన్నారు. ఇరిగేషన్ అధికారులు కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు స్వీయ పర్యవేక్షణ చేస్తూ, మే చివరి నాటికి పనులు పూర్తి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

# నిర్మాణ రంగ అభివృద్ధికి అండగా ఉంటాం

- ప్రణాళికతో ముందుకొచ్చే వారికి సహకారం
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- క్రెడాయ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు

విజయవాడ(చైతన్యరథం): కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ (సీఆర్‌డీఏఐ) సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం నగరంలోని కార్యా లయంలో జరిగింది. గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొ న్నారు. నిర్మాణ రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. నిర్మాణ రంగానికి చేయూత అందించేలా ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేశాం..ఎన్ని సమస్యలు ఎదురైనా ఉచిత ఇసుక ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. నిర్మాణ రంగం లో మైనింగ్ శాఖ పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో ఉన్న తీర ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నాం. బందరు, కృష్ణపట్నం, రామాయపట్నం సహా సుమారు 10 పోర్టుల నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాం. అదే సమయంలో హార్బర్ల నిర్మాణం, విమానాశ్రయాల నిర్మాణం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నాం.

మరోవైపు ఏపీఐఐసీ ద్వారా అనేక ప్రాంతాల్లో పారిశ్రామిక కారిడా ర్లు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేసుకునే వారికి తోడ్పాటు అందిస్తున్నాం. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నాం. పోలవరం– బనకచర్ల నదుల అనుసంధానం ద్వారా నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాం. నిర్మాణ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి తోడుగా నిలుస్తామని తెలిపారు.



# పెద్దిరెడ్డి కుటుంబ భూఆక్రమణలపై నివేదిక

- క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిఫార్సు
- భూములు పరిరక్షించని అధికారులపై చర్యలు
- ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశాలు



అమరావతి (చైతన్యరథం): మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై చిత్తూ రు జిల్లాలో అటవీ, ప్రభుత్వ, బుగ్గ మఠం భూముల ఆక్రమణలపై వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ విచారణ చేసి నివేదిక ఇచ్చారు. ఈ నివేదికలో సంబంధిత శాఖల భూములు ఆక్రమణలకు గురవుతున్నా రక్షించలేని వారిని బాధ్యులను చేయాలని, ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిఫార్సు చేసింది. ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ మంత్రి పవన్‌కళ్యాణ్ ఈ నివేదికను పరిశీలించా రు. అటవీ భూముల ఆక్రమణలకు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల అధికా రులతో చర్చించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ సిఫార్సులకు అనుగుణంగా చర్యలకు ఉపక్రమించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అటవీ భూములను సం రక్షించలేకపోయిన అధికారులను గుర్తించి నివేదిక రూపొందించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా భూములు ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులతో పాటు, అటవీ పర్యావరణ చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

# పశుసంవర్ధక రంగంలో ఏఐతో అభివృద్ధి

- రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిస్తాం
- పశురంగం అభివృద్ధిలో ఏపీ రోల్ మోడల్ కావాలి
- లైవ్ స్టాక్ ప్రగతికి బ్యాంకర్ల సహకారం అవసరం
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు
- ఏహెచ్ ఏఐ 2.0 ఇన్నోవేషన్ కాంక్లేవ్‌కు హాజరు



విజయవాడ (చైతన్యరథం): నగరంలోని ఫార్చ్యూన్ హోటల్‌లో మంగళవారం యానిమల్ హస్బెండరీ టెక్ ఏఐ 2.0 ఇన్నోవేషన్ కాంక్లేవ్ జీఎఫ్‌ఎస్‌టీ సమావేశం జరిగింది. వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆర్థిక ప్రణాళికా సంఘం ఛైర్మన్ కుటుం బరావు, పశుసంవర్ధక శాఖ అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జీఎఫ్‌ఎస్‌టీ ఆధ్వర్యంలో జరుపుకోవడం మంచి పరిణా మమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ లీడర్. అధికారంలో లేనప్పుడు కూడా సమాజం, ప్రజల గురించి ఆలోచించేవారు. కరోనా సమయంలో చంద్రబాబు జీఎఫ్‌ఎస్ టీ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. రాష్ట్ర ఆదాయం పెంపొందించడానికి ఇటు వంటి సమావేశాలు ఎంతో దోహదపడతాయన్నారు. సంపద సృష్టిస్తేనే పేదరికం నిర్మూ లన అవుతుంది. అది పశు సంవర్ధక రంగంలో ఆదాయ పెరుగుదల ఫలితాలు డైరెక్ట్‌గా పేదలకు అందుతాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను పశుసంవర్ధక రంగంలో ఉపయోగించుకోవడం ద్వారా మంచి అభివృద్ధి సాధించవచ్చన్నారు. ప్రభుత్వ ప్రోత్సా హకాలను పూర్తిస్థాయిలో వ్యవసాయ రంగానికి అందిస్తామని తెలిపారు. పశుసంవర్ధక రంగంలో కృత్రిమ గర్భోత్పత్తిని మరింత అందుబాటులోకి తీసుకువస్తామని వివరించా రు. లైవ్ స్టాక్ అభివృద్ధిలో ఇది చాలా కీలకంగా మారనుందన్నారు. 90 లక్షల మంది మహిళలు ఈ రంగంలో ఉన్నారని, బ్యాంకర్ల సహకారం ఈ రంగానికి ఎంతో ముఖ్య మని తెలిపారు. వారితో సమావేశాలు ఏర్పాటు చేసి అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా కోరతామని చెప్పారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాల నేది ముఖ్యమంత్రి చంద్రబా బు ఆలోచన. కుటుంబంలో రెండు ఆవులు ఉండాలని చెప్పారు. ప్రతిఒక్కరికీ ఏదొక పని కల్పిస్తే ఇతర వ్యాపకాలు ఉండవని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన ను ఆచరణలోకి తీసుకువస్తామని, పశురంగం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఏపీ దేశానికి రోల్ మోడల్ కావాలి..అందుకు అందరూ కృషిచేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయం.. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వ్యవసాయ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం, ప్రైమరీ సెక్టార్ జీవీఏ పెంచేందుకు కృషి చేస్తాం. పశు సంవర్ధక రంగంలో ఉత్పత్తి పెంచటంతో పాటుగా వాల్యూ అడిషన్ జరగటం మీద దృష్టి పెడితే రైతులకు ఆదాయం పెరగటంతో పాటుగా ప్రభుత్వ జీవీఏలో పశుసంవర్ధక శాఖ వాటా పెరుగుతుందన్నారు. ఇందుకు పశు సంవర్ధక శాఖ ఉత్పత్తులు రెడీ టు యూజ్ ప్రోడక్ట్స్‌గా మార్చడంపై దృష్టి పెట్టాలి. పశు సంవర్ధక శాఖ రంగంలో ఆదాయం పెరిగితే ఆ ఆదాయం ప్రత్యేక్షంగా పేదల ఆదా యం పెరుగుదలతో పాటు ప్రజలకు పౌష్టికాహారం అందుతుంది. అందుకే ఈ రంగం మీద దృష్టి పెట్టాలని సూచించారు.

# దళితుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన

- జగన్ ప్రభుత్వంలో దళితులపై దాడులు, దాష్టీకాలు
- పీ 4తో అణగారిన వర్గాల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి
- హెూం మంత్రి అనిత ఉద్ఘాటన
- తణుకు నియోజకర్గంలో బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ
- వెనుకబడిన తరగతుల సహకార ఆర్థికసంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

తణుకు (చైతన్యరథం): ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లేసి చరిత్రలో కనీవినీ ఎరుగని విజయాన్ని అందించి నేటికి ఏడాది పూర్తయిందని రాష్ట్ర హెూం, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత అన్నారు. దాదాపు ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందన్నారు. దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గంలో మంగళవారం హెూం మంత్రి అనిత సుమారు రూ. 6.5 కోట్ల విలువైన



పలు అభివృద్ధి పనులను ప్రారంభిచడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. నియోజకవర్గంలోని తణుకు, అత్తిలిలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపనలతో పాటు కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఈర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హెూంమంత్రి అనిత మాట్లాడుతూ.. దళితులకు అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ రెండు కళ్ల లాంటి వారన్నారు. అలాంటి వ్యక్తుల విగ్రహాలను ఒకేచోట ఏర్పాటు చేసుకోవడం దళితుల ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. 2019లో జగన్‌ను నమ్మి ప్రజలు ఓట్లు వేస్తే.. దళితులను టార్గెట్ చేసి పాలన సాగించారని మండిపడ్డారు. విశాఖలో దళిత డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడిగా ముద్రవేసి చనిపోయేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుడ్ని చంపి డోర్ డెలివరీ చేసిన ఘనత వైసీపీ నాయకులదేనని మండిపడ్డారు. ఓ మహిళా అధికారిని ఎన్నో రకాలుగా వేధించారన్నారు. తణుకు వైసీపీ మాజీ ఎమ్మెల్యే టీడీఆర్ బాండ్ల స్కామ్‌లో మునిగిపోయారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో దళితుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందన్నారు. బంగారు కుటుంబం కాన్సెప్ట్‌తో పీ4 విధానం ద్వారా అణగారిన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. సమానత్వానికి మార్గదర్శిగా సీఎం చంద్రబాబు పాలన సాగుతోందన్నారు. పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు హెూంమంత్రి అనిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

- కష్టాల్లో ఆదుకుంటున్నారు
- దేశంలో ఏ రాజకీయ పార్టీకీ లేని విధంగా టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు
- టీడీపీ రాజకీయ పార్టీ కాదు.. ఓ ఆత్మీయ కుటుంబం
- మంత్రి డోలా స్పష్టీకరణ
- రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్త కుటుంబానికి కార్యకర్తల బీమా రూ. 5 లక్షలు అందజేత

ప్రకాశం/తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): టీడీపీ కార్యకర్తల కష్టాల్లో పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు..జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం కామేపల్లి అగ్రహారానికి చెందిన టీడీపీ కార్యకర్త తానికొండ వెంకటరావు కుటుంబ సభ్యులకు మంగళవారం నాడు తూర్పునాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి రూ.5 లక్షల కార్యకర్తల బీమా చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....కార్యకర్తల కష్టాల్లో చంద్రబాబు, లోకేష్ అండగా నిలుస్తున్నారన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ఈ సంక్షేమ నిధి ద్వారా కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు వారి పిల్లలకు విద్యను అందిస్తున్నాం.

పార్టీ కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి పనిచేసే కార్యకర్తలు టీడీపీ సొంతం. టీడీపీ రాజకీయ పార్టీ కాదు..ఓ ఆత్మీయ కుటుంబం. పార్టీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా 70 లక్షల మంది కార్యకర్తలు అండగా ఉంటారు. కార్యకర్తలకు మంచి చేసే విషయంలో చంద్రబాబు, లోకేష్ ఎప్పుడూ ముందే ఉంటారని మంత్రి డోలా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తమ కుటుంబానికి అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి టీడీపీ కార్యకర్త వెంకట్రావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# విశ్వవ్యాప్తం ఎన్టీఆర్ నామం

- ఖండాంతరాలు దాటిన మహనీయుడి ఖ్యాతి
- జన హృదయాల్లో చిరస్మరణీయుడిగా నిలిచారు
- ప్రపంచవ్యాప్తంగా వజ్రోత్సవాలు అభినందనీయం
- బహ్రెయిన్ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్లో వక్తలు



బహ్రెయిన్: ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో వైభ వంగా జరుగుతున్నాయి. తాజాగా ఈ వేడుకలు బహ్రెయిన్ ఎన్ఆర్ఐ తెలుగుదేశం, ఎన్బీకే సేవా సమితి ఆధ్వర్యంలో అభిమానుల సమక్షంలో అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ తనయులు నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పొలిట్బ్యూరో సభ్యులు టి.డి.జనార్దన్, ప్రముఖ సినీనటి కళారత్న ప్రభ రమేష్, నందమూరి బెనర్జీ, నందమూరి బిజిలి, స్వచ్ఛాంధ్ర చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, తెలుగు యువత అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ, ప్రముఖ గాయకులు రాము, నాద ప్రియ పాల్గొన్నారు. ముందుగా అతిథులను ఘనంగా సత్కరించారు. బహ్రెయిన్ తెలుగుదేశం కార్యవర్గ సభ్యులు, ఇతర తెలుగు సంస్థలు, తెలుగు ఎకో వారియర్స్, సహాయ సహకారాలతో ఈ వేడుకలు నిర్వహించారు. సభలో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి.జనార్దన్ మాట్లాడుతూ అన్నగారి శతజయంతి వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నాం. ఇప్పుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు కూడా ప్రతి దేశంలో జరుపుకుంటున్నాం. జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన కథా నాయకుడు, మహా నాయకుడు ఎన్టీఆర్ అని కీర్తించారు.. రాజకీయాల్లో ఆయన ఏం చెప్పారో అదే చేశారు..ప్రజా నాయకుడిగానూ మనసులు గెలుచుకున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాలు నిర్వహించిన బహ్రెయిన్ తెలుగుదేశం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సినీరంగంలో ఎన్టీఆర్ ఖ్యాతిని మరో నటుడు అందుకోలేరు.. మరో నటుడికి సాధ్యం కాని ఎన్నో ఘనతలు ఎన్టీఆర్ వెండితెరపై సుసాధ్యం చేశారు.. కుటుంబంలో శుభకార్యాల కంటే ప్రజల క్షేమమే ముఖ్యమని ఎప్పుడూ చేప్పేవారని గుర్తుచేశారు. అన్న బాలకృష్ణ తండ్రికి తగ్గ తనయుడిగా కళా రంగం, సేవా రంగం, రాజకీయ, వైద్యరంగాల్లో సేవలు అందిస్తూ గొప్ప కార్యాలు చేస్తున్నారని అన్నారు.

**చిరస్మరణీయుడు ఎన్టీఆర్: ప్రభ**

ప్రముఖ నటి ప్రభ మాట్లాడుతూ తనపై అభిమానం చూపుతున్న ఎన్టీఆర్ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నన్ను గుర్తుపెట్టుకుని కార్యక్రమానికి పిలిచిన టి.డి.జనార్దన్కు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ నటుడిగా ఎన్నో పౌరాణిక, సామాజిక, జానపద పాత్రల తో ప్రేక్షకుల్లో గుర్తుండిపోయారని కొనియాడారు. ఎన్టీఆర్ పిల్లలు ఆయన వారసత్వాన్ని ఘనంగా ముందుకు తీసుకువెళుతుండటం గర్వకారణమన్నారు. స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. తెలుగు ఈకో వారియర్స్ ఆధ్వర్యంలో 65 వారాలుగా స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో ప్రతి శుక్రవారం బీచ్లలో ప్లాస్టిక్ నిర్మూలన కోసం చేస్తున్న వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా పట్టుదలతో పనిచేసే నాయకుడు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని కొనియాడారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు కారణమైతే తెలు గు వారి ఉనికిని చాటి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగు యువత అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా తెలుగుదేశం నిరంతరం అధికారంలో ఉండాలని, మరోసారి అధికారంలోకి రావడానికి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్ఆర్ఐ తెలుగుదేశం గల్ఫ్ అధ్యక్షుడు రావి రాధాక్రిష్ణ మాట్లాడుతూ గత ఎన్నికల విజయంలో ఎన్ఆర్ఐల పాత్ర అభినందనీయ మని ఎన్నికల కోసం సొంత డబ్బులతో రాష్ట్రానికి వచ్చిన ప్రతిఒక్కరినీ అభినందించారు. ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కమిటీ సభ్యులు కోడూరి వెంకట్ మాట్లాడుతూ తెలుగు వారి జీవితాల్లో వెలుగులు నిలిపిన అన్న ఎన్టీఆర్కు వెంటనే భారతరత్న ఇవ్వాలని కోరారు. అధికారం కోసం కష్టపడ్డ ఎన్ఆర్ఐలకు కూడా పార్టీ, ప్రభుత్వంలో సముచిత స్థానం ఇస్తే పూర్తి సేవాభావంతో ఇంకా అనేక కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మం నిర్వహించిన ఎన్ఆర్ఐ టీడీపీ బహ్రెయిన్ అధ్యక్షుడు రఘునాథ్బాబు, హరిబాబు తక్కెళ్లపాటి, ఆర్ఎస్ఎస్ మురళీకృష్ణ, కొత్తపల్లి రాజశేఖర్, డి.వి.శివకుమార్, రామ్ మోహన్ కొత్తపల్లి, అనిల్ ఆరె, సతీష్శెట్టి, పూర్ణ, నాగార్జునబాబు, ఇంతియాజ్, సతీష్ బొల్ల, ఎ.వి.రావు, పి.జె.నాయుడు, చంద్రబాబు, అనిల్ పమిడి, యుగందర్, అశోక్, ప్రవీణ్ చావా, మహేష్ మీరా, స్వాతి, స్రవంతి, ఉషారాణి, వంశీ, సందీప్, హరిప్రియ, శ్రీకాంత్, శ్రీవాణి, కోటేశ్వరరావు వింతల, అమరావతి అవెంజర్స్ క్రికెట్ టీం సభ్యులు అందరినీ ప్రతిఒక్క అతిథి ప్రత్యేకంగా అభినందించారు. పిల్లలతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమం అన్న ఎన్టీఆర్ యూట్యూబ్ చానల్ లో ప్రత్యక్ష ప్రసారం జరిగింది. ఎన్ఆర్ఐ వింగ్ గ్లోబల్ నెట్వర్క్ వైస్చైర్మన్ అశ్విన్ అట్లూ రి పర్యవేక్షణలో ఘనంగా ఏర్పాట్లు జరిగాయి.

## పీహెచ్సీల పనితీరులో

# కృష్ణా, విజయనగరం, ప్రకాశం ముందంజ

- దిగువన రాయలసీమ, అట్టడుగున అనంతపురం
- పర్యవేక్షణ, పనితీరు మెరుగుపడేలా చర్యలు
- జిల్లా కార్యాలయాల్లో అవినీతికి అడ్డుకట్ట వేయాలి
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో వివిధ ఆరోగ్య సేవలు, పథ కాలు అమల వుతున్న తీరుపై వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం మూడున్నర గంటల పాటు సుదీర్ఘంగా సమీక్షించారు. జిల్లాల వారీగా పనితీరును సోదా హరణంగా వెల్లడించి ర్యాంకులను ప్రకటించారు. ప్రజలకు వైద్యసేవలు అందించడంతో పాటు వివిధ పథకాల అమలును పర్యవేక్షించే జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు (డీఎంహెచ్వోలు), జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ కర్తలు(డీసీహెచ్ఎస్లు) పనితీరు పై కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. జవాబుదారీతనంతో పనిచేసే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా వైద్యాధికారుల కార్యాలయాలపై వస్తున్న అవినీతి ఆరోపణలకు అడ్డుకట్ట వేయడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు (డీఎంహెచ్వోలు), జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్తల (డీసీహెచ్ఎస్లు)తో మంగళ వారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్లో మంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెకండరీ హెల్త్ డైరెక్టర్ ఎ.సిరి, ఇతర విభాగాధిపతులు పాల్గొనగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వర్చువల్గా పాల్గొన్నారు.

**జిల్లాల వారీ పనితీరు**

అంతర్గత మదింపు ప్రకారం జిల్లాల వారీగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందిం చే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పీహెచ్సీలు), పట్టణ ప్రాంతాల్లో పనిచేసే పట్టణ పీహె చ్సీల పనితీరును మంత్రి వెల్లడించారు. ఈ విషయంలో ఉమ్మడి కృష్ణా జిల్లా మొదటి స్థానం, విజయనగరం, ప్రకాశం జిల్లాలు ఆ తరువాతి స్థానంలో ఉన్నాయని తెలిపారు. అనంతపురం జిల్లా పనితీరులో అట్టడుగు స్థానం, మిగిలిన మూడు రాయలసీమ జిల్లాలు ఇంకా కింది స్థానాల్లో ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా జిల్లాల పనితీరుకు సంబంధించి జిల్లా వైద్యాధికారుల నుంచి వివరణ అడిగారు. ఈ పరిస్థితిని మెరుగుపర్చ డానికి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరులో వెనుకబడడంతో పాటు రాయలసీమలోని సెకండరీ ఆసుపత్రుల పనితీరుపై కూడా మం త్రి ఆందోళన వ్యక్తం చేశారు. నిర్దేశిత లక్ష్యాల్లో ఏడు జిల్లాలు 10 శాతం(అనంతపురం, కర్నూలు)నుంచి 24 శాతం(తిరుపతి జిల్లా) మేరకే శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు వెల్లడించారు. చిత్తూరు జిల్లాలో మాత్రం 42 శాతం మేరకు శస్త్ర చికిత్సలు జరిగాయి. ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల్లో కూడా రాయలసీమ ప్రాంతంలోని ప్రభుత్వ సెకండరీ ఆసుపత్రుల తీరు మెరుగుపడాలని మంత్రి సూచించారు. దీంతోపాటు ఎన్టీఆర్ వైద్య సేవల వినియోగంలో రాయలసీమ జిల్లాల్లోని సెకండరీ ఆసుపత్రులు బాగా వెనుక బడడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కడప జిల్లాలోని సెకండరీ ఆసుపత్రుల్లో చేసిన సర్జరీల్లో కేవలం మూడు శాతమే ఎన్టీఆర్ వైద్యసేవలో నమోదయ్యాయి. మొత్తం మీద రాయలసీమ జిల్లాల్లో ఎన్టీఆర్ వైద్యసేవ కింద గరిష్ఠంగా 25శాతం చికిత్సలు మాత్రమే నమోదు కావడంతో కనీసం 30శాతం శస్త్ర చికిత్సలు నమోదయ్యేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**జిల్లా వైద్యాధికారుల పనితీరు మెరుగుకు చర్యలు**

జిల్లా వైద్యాధికారుల పనితీరుపై ఆరోగ్య రంగంలో ఆయా జిల్లాల ప్రగతి ఆధారపడి ఉంటుందని, ఈ విషయంలో మరింత మెరుగైన ఫలితాలను సాధించడానికి సుదీర్ఘ చర్చ అనంతరం మంత్రి కొన్ని నిర్ణయాలు ప్రకటించారు. వీరి పనితీరుపై పర్యవేక్షణాలోపం, పనితీరు అంచనా, రిపోర్టింగ్లో ఉన్న లోపాలను ఎత్తి చూపారు. ఆశించిన మేరకు పరి పాలనా అనుభవం లేని జిల్లా వైద్యాధికారులు కిందిస్థాయి పాలనా సిబ్బందిపై ఆధారప డడంతో పలు అక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగే నియామ కాలు కేవలం ప్రతిభ ఆధారంగా జరగాల్సి ఉన్నా ఉద్యోగాలిప్పిస్తామంటూ జిల్లా కార్యాలయాల్లో అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు వస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీన్ని అరికట్టేందుకు ఆయా జిల్లా వైద్యాధికారులు నియామక సమయాల్లో ప్రతిభ ఆధారిత ఎంపిక విషయాన్ని వెల్లడిస్తూ దళారుల బారిన పడొద్దని పత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా అధికారుల పాలనా సామర్థ్యాన్ని పెంచి కిందిస్థాయి సిబ్బందిపై ఆధారపడకుండా తగు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టాలని కూడా నిర్ణయించారు. జిల్లా కార్యాలయాల్లో కిందిస్థాయి సిబ్బంది దీర్ఘకాలం పాటు ఒకే చోట పనిచేయడం వల్ల అక్రమాలకు తావిస్తోందని, దీన్ని అడ్డుకునేందుకు వారిని మూడేళ్లకోసారి బదిలీ చేయాలని ఆదేశించారు. వైద్యాధికారులు, పాలనా సిబ్బంది వ్యవ హార శైలికి సంబంధించి పలు మార్గాల ద్వారా సమాచారాన్ని సేకరించుకుని అక్రమా ర్కులపై ముందస్తు చర్యలు చేపట్టే వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని మంత్రిత్వ శాఖలోని సంబంధిత ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.

**పనితీరు ఆధారంగా గ్రేడ్లు ఇవ్వాలి**

జవాబుదారీ తనంతో జిల్లా వైద్యాధికారులు పనిచేసేందుకు ఏడాదికి రెండు సార్లు వారి పనితీరును మదింపు చేసి పనితీరు బాగోలేదు, బాగుంది, చాలా బాగుంది అని గ్రేడ్లు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ప్రతి అధికారి తమ పరిధిలో ఉన్న ప్రతి సెంకదరీ ఆసుపత్రిని నిర్దిష్ట కాలపరిమితిలో సందర్శించి అక్కడి లోటుపాట్లపై నివేదికలు సమర్పిం చాలని నిర్ణయించారు. వారి క్షేత్రస్థాయి పర్యటనలకు సంబంధించి స్పష్టమైన విధి విధానాల్ని రూపొందించి వాటి ద్వారా ప్రయోజనకరమైన నివేదికలు ఉన్నతాధికారులకొచ్చేలా చూడాలని మరో నిర్ణయాన్ని తీసుకున్నారు. జిల్లా వైద్యాధికారుల పనితీరుపై క్రమం తప్పకుండా తనకు నివేదికలు సమర్పించాలని మంత్రి ఆదేశించారు. మీడియాలో వస్తున్న వ్యతిరేక వార్తలకు సంబంధించి వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.

# అబుదాబిలో వాసవీ మాత జయంత్యుత్సవాలు

### ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కార్యక్రమం - ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్



అబుదాబి: ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అబుదాబిలోని బీఏపీఎస్ హిందూ దేవాలయంలో వాసవీ మాత జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, నారా లోకేష్ ఆర్యవైశ్య సమాజానికి, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వాసవీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పట్టు వస్త్రాలు సమర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీఎన్ఆర్ టీకి ఇచ్చే ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమం వామ్ అబుదాబి అధ్యక్షుడు రాజేష్ బైసాని ఆధ్వర్యంలో నిర్వహించారు. యూఏఈలోని పలు ప్రాంతాల నుంచి తెలుగు ప్రజలు పాల్గొన్నారు.



# అసెంబ్లీ అంచనాల కమిటీ సమీక్ష

### - 2019-22 బడ్జెట్ కేటాయింపులపై చర్చ
### - పాల్గొన్న కమిటీ అధ్యక్షుడు, సభ్యులు

అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీ అంచనాల కమిటీ అధ్యక్షుడు మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం అసెంబ్లీ భవనంలోని కమిటీ హాలులో ఎస్టిమేట్స్ కమిటీ సమావేశమైంది. 2019 నుంచి 2022 వరకూ మూడేళ్ల కాలంలో సాంఘిక, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖలతో పాటు పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖలకు సంబంధించిన బడ్జెట్ అంచనాలపై ఆయా శాఖల అధికారులతో చర్చించారు. ఉదయం 11 గంటలకు సాంఘిక సంక్షేమ శాఖ, మధ్యాహ్నం రెండు గంటలకు గిరిజన సంక్షేమ శాఖ, 3.30 గంటలకు మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో ఆయా శాఖలకు 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో బడ్జెట్ అంచనాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే బుధవారం ఉదయం 11 గంటలకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 2019-22 మూడేళ్ల కాలంలో బడ్జెట్ అంచనా లపై సమీక్ష జరగనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు అఖిల ప్రియ, పార్థసారథి, మద్దిపాటి వెంకటరాజు, నిమ్మక జయకృష్ణ, అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్‌కుమార్, సాంఘిక, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పైలెట్ ప్రాజెక్టుగా టీడీపీ శిక్షణ తరగతులు

### - సమర్థ నాయకత్వం కోసమే కార్యక్రమం
### - పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
### - ఆరో రోజూ శిక్షణలో నాయకులు



మంగళగిరి (చైతన్యరథం): సమర్థవంతమైన నాయకత్వంతో పాటు.. ప్రజా సంక్షేమా నికి పాటుబడే నేతలను తయారు చేసేందుకు ఒక పైలెట్ ప్రాజెట్‌గా టీడీపీ శిక్షణ తరగ తులు నిర్వహిస్తున్నట్లు నాయకులు వివరించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబా బు, యువ నాయకులు నారా లోకేష్ ఆదేశానుసారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ఆధ్వర్యంలో ఆరో రోజూ కొనసాగాయి. కనిగిరి నియోజకవర్గ నాయకులకు శిక్షణ ఇచ్చారు. ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ దమ్మాలపాటి కౌశిక్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అన్నివర్గాల అభివృద్ధికి టీడీపీ కట్టుబడి పనిచేస్తుందన్నారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను కొనసాగిస్తూ నాయ కులు ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ప్రాధాన్యతను కార్యక్ర మంలో పాల్గొన్న నేతలకు తెలియజేశారు. నియోజకవర్గాల వారీగా నాయకుల అభి ప్రాయాలు, సూచనలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు చేపట్టిసమసమాజ స్థాపన, బడుగుల అభివృద్ధే పార్టీ ధ్యేయమన్నారు. సమాజంలో అసమాన తలు రూపొందించి ప్రగతిశీల సమాజానికి ప్రతి నాయకుడు కృషిచేయాలని పిలుపు నిచ్చారు.

# సైన్యానికి దైవబలం మెండుగా ఉండాలి

### పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ - బిక్కవోలు సుబ్రహ్మణ్య ఆలయంలో పూజలు



తూర్పుగోదావరి (చైతన్యరథం): పాకిస్తాన్‌కు గట్టి గుణపాఠం చెప్పిన దేశసైన్యానికి, నాయకత్వానికి దైవబలం మెండుగా ఉండాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కాంక్షించారు. సైనికుల సంకల్ప బలానికి దైవబలం తోడుగా ఉండాలని ఉప ముఖ్యమం త్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలనుసారం జనసేన ఎమ్మెల్యేలు, నాయకులు, వీర మహిళలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల్లో షష్ట షణ్ముఖ క్షేత్రాలు, ఇతర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు కుమార సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వ రుని ఆశీస్సులు దేశ సైనికులకు తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. జాతీయతను పెంపొందించే విషయంలో జనసేన ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. తొలుత నిడదవోలు నుంచి వేమగిరి మీదుగా మంత్రి కందుల దుర్గేష్‌తో పాటుగా జన సైనికులతో ప్రారంభమైన బస్సు యాత్ర బిక్కవోలుకు చేరుకున్న అనంతరం కార్యక్రమం సజావుగా జరగాలని పురాతన లక్ష్మీ గణపతి వారి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఆ తర్వాత జాతీయ పతాకాలు పట్టుకుని మంత్రి కందుల దుర్గేష్ శ్రీకుమార సుబ్రహ్మణ్య స్వామి సన్నిధి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. సురులను కాపాడి అసురులను సంహరించిన సుబ్రహ్మణ్యస్వామిలా నేడు దుష్ట ముష్కరులు, ఉగ్రవాదం నుంచి దేశాన్ని కాపాడుతున్న నిజమైన సైన్యాధ్యక్షులు భారత సైనికులు అని కొనియాడారు. వారికి ఆత్మస్థైర్యం, ధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. పాకిస్థాన్‌పై చేస్తున్న ధర్మ యుద్ధం లో భారత సైన్యానికి, ప్రధాని మోదీకి భగవంతుని ఆశీస్సులు, దైవబలం మెండుగా ఉం డాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం అమర సైనికులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల వెంచర్ కోసం రోడ్డు మళ్లించారు

### ప్రజావినతుల కార్యక్రమంలో రైతుల ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన వీరాంజనేయులు, వీరంకి గురుమూర్తి







మంగళగిరి (చైతన్యరథం): తన కొడుకులు తనకు తెలియకుండా తన ఆస్తిని నెల్లూరు లో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని వృద్ధాప్యంలో తనను పట్టించుకోవడం లేదని గుంటూరుకు చెందిన దూలిపర్తి దమయంతి ఆవేదన వ్యక్తం చేసింది. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజావినతుల కార్యక్రమంలో ఈ మేరకు వినతిపత్రం అందజేసి తన ఆస్తిని ఇప్పించి న్యాయం చేయాలని వేడుకుంది. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి అర్జీలు స్వీకరించారు.

నంద్యాల జిల్లా జమ్మలమడుగు జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం భూ సేకరణ పనులు చేపడితే.. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు చేపట్టిన రియల్ వెంచ ర్ కోసం ఈ ప్రక్రియను నిలుపుదల చేసి వారి వెంచర్ సమీపంగా రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు చేపట్టారని రైతులు ఫిర్యాదు చేశారు. దీనివల్ల పేద రైతులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని.. అధికారులు పరిశీలించి చిన్నకారు రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

అలత్తూరు, గోవిందప్పనాయుడు పంచాయతీల మధ్య కాళంగి నదిపై చెక్‌డ్యామ్, కాజ్ వేను నిర్మించాలని తిరుపతి జిల్లా బీఎన్ కండ్రిక గ్రామానికి చెందిన టీడీపీ మండల అధ్యక్షుడు మావిళ్లపల్లి సుధాకర్‌నాయుడు అర్జీ ఇచ్చారు.

తాము కొనుగోలు చేసిన పొలంలోకి వెళ్లకుండా పూజారి శ్రీరాములు, చెన్నయ్య, ఆడవాళ్ల కేశవులు, రామాంజనేయులు, గంగాధర అనే వ్యక్తులు తమను ఇబ్బంది పెడుతున్నారని సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన పి.శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పష్టంగా సర్వే చేసి తమకు దారి ఉందని చెప్పినా వీరు తమపై దౌర్జన్యం చేస్తున్నారని..వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

2018లో ఎన్ఆర్ఈజీఎస్ కింద తాము చేసిన పనులకు సంబంధించిన బిల్లులు నేటికీ రాలేదని.. దయచేసి బిల్లులు ఇప్పించాలని చిత్తూరు జిల్లా బీఎన్ కండ్రిగ మం డలం నెలవాయి గ్రామానికి చెందిన తుమ్మల కన్నయ్య నాయుడు విజ్ఞప్తి చేశారు. అలాగే నెలవాయి గ్రామంలో ఉన్నత పాఠశాల ఆట స్థలానికి ప్రహరీ నిర్మించేందుకు గ్రాంట్ మంజూరు చేయాలని కోరారు.

తాను ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడలో ఎంబీఏ చదువుతున్నానని.. ఆరోగ్యం బాగాలేక కొన్నిరోజులు వెళ్లకపోవడంతో హాజరు పేరు తో హాల్ టికెట్ ఇవ్వలేదని కాకినాడ జల్లా సామర్లకోట మండలం పి.వేమవరం గ్రామానికి చెందిన ఎలిశెట్టి రోషిణి ఆవేదన వ్యక్తం చేసింది. దాంతో తాను పరీక్షలు రాయలేకపోతున్నానని.. హాల్ టికెట్ ఇప్పించాలని అభ్యర్థించింది.

తన భూమిని సబ్ డివిజన్ చేయమని గత ఐదు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం ఉమాపతి నగరం గ్రామానికి చెందిన వంకాయలపాటి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. దయ చేసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

2024 సంవత్సరానికి అధికారులు రైతుల నుంచి నీటి తీరువా వసూలు చేయ కుండా.. ఈ సంవత్సరం 2024, 2025 రెండు సంవత్సరాలకు వడ్డీతో కలిపి చెల్లిం చాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారని బాపట్ల జిల్లా నగరం మండలం బెల్లంవారి పాలెంకు చెందిన కిలారి రమణకుమార్ ఫిర్యాదు చేశారు. రైతుల తప్పు లేదు కనుక వడ్డీ లేకుం డా నీటి తీరువా కట్టించుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళలు గొప్ప స్థానాల్లో ఉండాలనేదే సీఎం ఆకాంక్ష : ఎమ్మెల్యే అదితి



విజయనగరం (చైతన్యరథం): మహిళలు అన్ని రంగాల్లో విజయవంతంగా రాణించడం ఎంతో సంతోషించదగిన విషయమని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. మంగళవారం విజయనగరం ద్వారపూడిలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా తరగతులను ఆమె ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో మహిళా సాధికారత సాధ్యమైందన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, మరిన్ని గొప్ప స్థానాల్లో ఉండాలనేదే చంద్రబాబు ఆకాంక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదిలక్ష్మి, ఎంపీడీవో వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో 385 కిలోల గంజాయి స్వాధీనం

పాడేరు (చైతన్యరథం): మన్యం నుంచి మైదాన ప్రాంతానికి తరలించేందుకు సిద్ధం చేసిన 385 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేశామని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ (అనకాపల్లి) సుర్జిత్‌సింగ్ తెలిపారు. పెదబయలు మండలం వనభంగి పంచాయతీ దుమ్మగూడ గ్రామానికి చెందిన కె.సత్తిబాబు మైదాన ప్రాంతానికి తరలించేందుకు గ్రామ సమీపంలోని పొదల్లో గంజాయిని నిల్వ చేసినట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా బృందం, పాడేరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బందితో కలిసి సోమవారం తెల్లవారుజామున దుమ్మగూడ గ్రామంలో దాడులు నిర్వహించి పొదల్లో నిల్వ ఉంచిన 385 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి నిల్వ చేసిన వ్యక్తి అదే గ్రామానికి చెందిన కె.సత్తిబాబుగా గుర్తించి అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో సీఐ జె.శ్రీనివాసరావు, ఎస్ఐలు పీవీ గిరి, బీసీహెచ్ వీర్రాజు, హిరణ్, హెచ్‌సీ ఎంఎస్ నాయుడు, సిబ్బంది బి.కిరణ్‌కుమార్, వి.సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.



# తణుకులో రూ.4.9కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం



తణుకు (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ప్రతి గ్రామంలోనూ రహదారులు మురుగు కాలువలు, తాగునీటి సదుపాయం వంటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గ పరిధిలో 4.9 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులను ఏపీఐఐసీ చైర్మన్ మంతెన శివరామరాజు, ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణలతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి అనిత మాట్లాడుతూ... వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళితులనే లక్ష్యంగా చేసుకుని పరిపాలన కొనసాగించారని విమర్శించారు. దళితులపై సైతం అట్రాసిటీ కేసులు పెట్టారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు దళిత కుటుంబాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు బంగారు కుటుంబం అనే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నదని మంత్రి అనిత వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు లాంటి వసతులు కల్పించాలి. ముఖ్యంగా మహిళలకు చేయూతనందించి ఆర్థికంగా నిలబడాలని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు బీజం వేశాము. అవన్నీకూడా ప్రారంభోత్సవం చేయుకోవడానికి ఇక్కడికి రావడం జరిగింది. జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి దళితులనే లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపించి పరిపాలన కొనసాగించారు. కాని కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత దళితుల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.

# వైభవంగా శ్రీజటలమ్మ అమ్మవారి సిరిమాను ఉత్సవం

భీమిలి (చైతన్యరథం): భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో కొలువుదీరిన శ్రీజటలమ్మ తల్లి పండగ మహోత్సవం మూడు రోజులుగా వైభవంగా సాగుతోంది. మూడో రోజు మంగళవారం అమ్మవారి సిరుమాను మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు. ప్రధానంగా సిరిమాన్ ఉత్సవం వైభవంగా సాగింది.



# అమ్మకానికి పొరుగు సేవల ఉద్యోగ నియామకాలు




పార్వతీపురం (చైతన్యరథం): పాలకొండ నగర పంచాయతీలో పొరుగుసేవల ఉద్యోగ నియామకానికి డబ్బులు చేతులు మారుతున్నాయని సోమవారం పీజీఆర్ఎస్లో ఫిర్యాదులు అందాయి. పారిశుద్ధ్య విభాగంలో పనిచేసి, అనిశాకు చిక్కిన కె.వీరభద్రరావు, సామాజిక కార్యకర్త డి.రమేష్ వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. 2022లో వీరభద్రరావుతో పాటు అప్పటి కమిషనరు అనిశాకు చిక్కారు. కానీ కమిషనర్ను తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. పారిశుద్ధ్య విభాగంలో సహాయకుని ఉద్యోగం ఖాళీగా ఉంది. దీన్ని భర్తీ చేసి, సొమ్ము చేసుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు

## గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేసేది చంద్రబాబే

- జీవో నెం.3 తరహాలో మరో జీవో వస్తుంది చంద్రబాబుకు ధన్యవాదలు తెలిపిన :రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్




పాడేరు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... ఆదివాసుల హక్కులు, చట్టాలు కాపాడుతున్న ఘనత టీడీపీదేనని, ఎన్టీఆర్ హయాం నుంచి నేటి వరకు ఆదివాసులకు అండగా నిలిచారని అన్నారు. 1986లో 275జీవో ఇవ్వడం కానీ, 2000 సంవత్సరంలో జీవో నెం.3 ఇచ్చి ఆదివాసీ నిరుద్యోగులకు డీఎస్సీ ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జీవో నెం.3 రాద్దాయితే కనీసం జగన్మోహన్‌రెడ్డి నోరు మేదపాలేదని మండిపడ్డారు. గిరిజన పక్షపాతి చంద్రబాబునాయుడు కాబట్టి జీవో నెం.3పై గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి జీవో నెం.3 అమలు చేశారని అన్నారు. మరోసారి జీవో నెం.3కి దీటుగా మరో జీవో తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేయడం ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే గిరిజనులకు మేలు జరుగుతుందని వైసీపీ పార్టీ చెప్పే మాయమాటలకు గిరిజనులు మోసపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, గూడ సర్పంచ్ జ్ఞానప్రకాష్,శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,ముంచంగిపుట్టు మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జాగత్రాయ్,క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్,యూనిట్ ఇంచార్జి మజ్జి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. మామిడిపల్లి గ్రామంలో రూ.21 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులకు రుణాలు, పెట్టుబ డులు అందించడంలో ఈ సంఘం తోడ్పడుతుందని, గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి ఇది మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్పీ భంజ్‌దేవ్, టీడీపీ మండల అధ్యక్షుడు ఆముదాల పరమేష్, డొంక అన్నపూర్ణమ్మ, బూస తవుడు, మత్స శ్యామ్ పాల్గొన్నారు.

## ఏపీ క్రీడా పాలసీ దేశానికే ఆదర్శం : మంత్రి కొండపల్లి




విజయనగరం (చైతన్యరథం): క్రీడా విధానంలో ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఏపీలోనే ఉద్యోగాల భర్తీలో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. క్రీడల నిర్వహణ కోసం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను సమకూరుస్తున్నామని చెప్పారు. చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. విజయనగరం రాజీవ్ క్రీడా మైదానంలో జరుగుతున్న 3వ జాతీయ తైక్వాండో శిక్షణ సెమినార్‌కి మంత్రి శ్రీనివాస్ హాజరయ్యారు. క్రీడాకారులకు ఇస్తున్న శిక్షణను చూశారు. ఒడిశా, ఛత్తీస్గఢ్, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్కు చెందిన కోచ్లు, క్రీడాకారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి: కూన రవికుమార్



ఆమదాలవలస (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ మహిళా పక్షపాతిగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన మహిళా కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

## పది నెలల్లో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు చేశాం

**●కూటమి పాలనలో నగరమంతటా అభివృద్ధి : టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 10 నెలల్లో నగరంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు రూ. 100 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని డబుల్ ఇంజన్ సర్కారులో శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), ఎమ్మెల్సీ సోము వీర్రాజు చెప్పారు. ఫేజ్–1లో భాగంగా 10వ డివిజన్‌లో ఐదు పార్కులు, 9వ డివిజన్‌లో రెండు అభివృద్ధికి స్థానిక మోడల్ కాలనీలోని పార్కు వద్ద సుమారు రూ.కోటి 95 లక్షలతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమండ్రి సిటీలో అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రోడ్లు కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు. నగరంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పని ఒక అవగాహన, ప్రజల ఆలోచనలకు తగ్గట్టు చేస్తున్నామన్నారు. అభివృద్ధి ఒకే చోట కాకుండా నగరమంతటా జరిగే చూస్తున్నామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జెఎన్ రోడ్డు వంటి ప్రధాన మార్గాల్లోనే అవసరం లేక పోయినా డివైడర్లు, ఫుట్ పాత్‌లు నిర్మించారని బడుగులు నివసించే ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల్లో తాము మార్పు చేసి చూపించారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. గతానికి, ఇప్పటికీ జరిగిన తేడా ప్రజలు గమనించాలని కోరారు. రాజమండ్రి నగర ప్రజల 15 ఏళ్ళ కల సాకారం చేసేందుకు గోదావరి గట్టున రివర్ ఫ్రంట్ పనులకు అకురార్పణ జరిగిందన్నారు. రాజమండ్రిని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో రివర్ ఫ్రంట్ పనులకు శ్రీకారం చుట్టామని, రూ.8 కోట్లతో అప్పర్ ప్రామినేట్ ముందుగా చేస్తున్నామని, లోయర్ ప్రామినేట్ పనులను రూ.14 కోట్లతో చేస్తారని దీంతో మొత్తం రూ. 22 కోట్లతో రివర్ ఫ్రంట్ పూర్తవుతుందని ఆయన చెప్పారు. గోదావరి గట్టుకు, అక్కడ ఉన్న ప్రముఖుల విగ్రహాలకు మరింత శోభ చేకూర్చే విధంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు.

## కొండవీడు కోటను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించండి

**● కోట సమగ్రాభివృద్ధిపై ఢిల్లీలో కేంద్రపర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో చర్చించిన ప్రత్తిపాటి**



**టీడీపీ హయాంలో రూ.40కోట్లతో కొండవీడు కోట ఘాట్ రోడ్ అభివృద్ధి..**

చిలకలూరిపేట (చైతన్యరథం): గొప్ప సాంస్కృతిక మరియు చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగిన కొండవీటు కోట అభివృద్ధికి సహకరించాలని, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అతిసమీపంలో ఉన్న కోట ప్రాంతం సహజసిద్ధమైన సరస్సులతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యకలాపాలకు అనువైన ప్రదేశమని, అలాంటి ప్రాంత అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టాలని కేంద్ర పర్యాటకమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. ఎంపీ లావు కృష్ణదేవరాయలుతో కలిసి మంగళవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన ప్రత్తిపాటి చిలకలూరిపేట నియోజకవర్గానికే తలమానికంగా నిలిచే కొండవీడు కోట ప్రాశస్త్యాన్ని, దాని అభివృద్ధి ఆవశ్యకతను షెకావత్‌కు వివరించారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా కొండవీడు ప్రాంతానికి తొలుత ఇన్ క్రెడిబుల్ ఇండియా, దేఖో అప్నా దేశ్ విభాగాల కింద విస్తృత ప్రాచుర్యం కల్పించాలని ప్రత్తిపాటి కేంద్రమంత్రిని కోరారు.

కొండవీడు కోట ప్రాంత భౌగోళిక స్వరూపాన్ని గుర్తించిన చంద్రబాబు నాయుడు 2018లో రూ.40కోట్ల వ్యయంతో కోట ఘాట్ రోడ్డును అభివృద్ధి చేశారని, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీప్రభుత్వం కొండవీడు ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ప్రత్తిపాటి కేంద్రమంత్రికి తెలియచేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పూర్తిగా కళతప్పిన కొండవీడు కోటకు పూర్వవైభవం తీసుకురావడంతో పాటు, జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమిప్రభుత్వ ఆలోచని ప్రత్తిపాటి కేంద్రమంత్రికి వివరించారు.

**కోటను జాతీయ వారసత్వ సర్క్యూట్‌లో చేర్చండి...**

కొండవీడు కోటను జాతీయ వారసత్వ సర్క్యూట్‌లో చేర్చాలని, తద్వారా దాని ఖ్యాతి అంతర్జాతీయస్థాయిలో ఇనుమడిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. కోటను సందర్శించడానికి వచ్చే పర్యాటకులకోసం ఫుడ్ కోర్టులు, రోప్ వే మార్గం, పురావస్తు మరియు పర్యాటక మౌలిక వసతుల కల్పనకు కేంద్రం నుంచి ఉదారంగా నిధులు వచ్చేలా చూడాలని ప్రత్తిపాటి షెకావత్‌ను కోరారు.

# సత్ఫలితాలు ఇచ్చిన ధర్మారావు ఫౌండేషన్ ఉచిత డీఎస్సీ కోచింగ్

**●శిక్షణ పొందిన అభ్యర్థుల్లో సంతృప్తి... 110 రోజులుగా ఉచిత శిక్షణ...**

**●మంత్రి రామానాయుడు ఔదార్యం... ● నేడు ముగింపు సభ**



పాలకొల్లు (చైతన్యరథం): ఉపాధ్యాయ ఉద్యోగార్థులకు డీఎస్సీ నోటిఫికేషన్ పడటం అనేది చిరకాల స్వప్నం. అలాంటి స్వప్నం కూటమి ప్రభుత్వం వచ్చాక సాకారం అవ్వటమే వారిని ఆనందంలో ముంచెత్తే అంశం. అది ఒక ఎత్తయితే డీఎస్సీ పరీక్షకు హాజరవ్వటం, దానికి ప్రిపేర్ అవటం, విజేతలు కావటం అభ్యర్థుల ముందున్న అసలైన సవాళ్లు. ఈ సవాళ్లు అధిగమించడానికి అభ్యర్థులు అష్ట కష్టాలు పడుతుంటారు. ఆర్థిక ఇబ్బందులు, సుదూర ప్రాంతాలకు వెళ్లి శిక్షణ పొందడం, వంటి కనిపించని కష్టాలు అనేకం ఉంటాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నేటి ఉభయ తెలుగు రాష్ట్రాలు రెండిటి లోను అవనిగడ్డ ప్రగతి ఉపాధ్యాయ ఉద్యోగ శిక్షణ సంస్థలో శిక్షణ పొంది వేలమంది ఉపాధ్యాయులయ్యారు. అందువల్ల అక్కడ చేరడానికి, శిక్షణ పొందడానికి ప్రతి ఉపాధ్యాయ ఉద్యోగార్థి పరితపిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది పడిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గానికి చెందిన కొందరు ఉపాధ్యాయ ఉద్యోగార్థులు మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి "అవనిగడ్డ ప్రగతి"కి పంపటానికి సిఫారసు చేయమని అడిగారు. శిక్షణకు అయ్యే ఖర్చులు, ఇతర కష్టసుఖాలు ఆయనకు వివరించారు.

**మంత్రి రామానాయుడు స్పందన అద్భుతం**

తన దగ్గరకు వచ్చి కష్టసుఖాలు చెప్పిన ఉపాధ్యాయ ఉద్యోగార్థుల పది 12 మందిని అడిగారు. "మన పాలకొల్లు నియోజకవర్గంలోనూ పరిసర ప్రాంతాల్లోనూ ఎంతమంది డీఎస్సీ పరీక్షకు అటెండ్ అయ్యే వాళ్ళు ఉంటారని" గణాంకాలు ఆరా తీశారు. సుమారు 800 మంది వరకు ఉంటారని వారు బదులిచ్చారు. మరి వారందరి పరిస్థితి ఏమిటి? అని అడిగారు. ఎక్కువమంది వెళ్లలేరు. ఇంటి దగ్గరే ఏదో చదువుకుంటారు అని చెప్పారు. దీనికి స్పందించిన మంత్రి రామానాయుడు వారిని పంపించేసి ఆ మరుసటి రోజే విజయవాడ నుంచి అవనిగడ్డ ప్రగతి శిక్షణ సంస్థకు నేరుగా వెళ్లి పరిస్థితిని వివరించి పాలకొల్లులో ప్రగతి ఆధ్వర్యంలో డీఎస్సీ శిక్షణ కేంద్రం పెట్టాలని, అందుకు స్థానికంగా అయ్యే ఖర్చులు ధర్మారావు ఫౌండేషన్ భరిస్తుందని వారికి చెప్పి ఒప్పించారు. అందులో భాగంగానే 110 రోజుల కిందట పాలకొల్లులో తన తండ్రి పేరిట ఏర్పాటుచేసిన ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రంను ఏర్పాటు చేశారు. అడిగింది పది మందైనా నియోజకవర్గం మొత్తం మీద 800 మంది దీనిలో శిక్షణ పొందారు.

**వ్యయ, ప్రయాసలను సైతం భరించి**

ఉచిత డీఎస్సీ శిక్షణ అంటే మూడు నాలుగు గంటల పాటు ఉపాధ్యాయులతో బోధన అనుకుంటే పొరబడినట్లే... ఒక్కసారి చూస్తే చాలు ఆశ్చర్యపోక తప్పదు. శిక్షణ పొందిన అభ్యర్థుల సైతం ఇటువంటి కోచింగ్ రాష్ట్రంలోనే కాదు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉండదని అందరూ ముక్తకంఠంతో రోజు సంభాషించుకుంటున్న మాటలు... ఎందుకంటే కోచింగ్ నిర్వహణకు సంబంధించి దాదాపు 50 లక్షలకు పైగా ఖర్చు పెట్టారు. స్థానిక బిఆర్ఎంవి మున్సిపల్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసుకున్న ఆ పాఠశాల విద్యార్థుల బోధనకు ఎటువంటి ఇబ్బంది అసౌకర్యం కలగకుండా మంత్రి రామానాయుడు సొంతంగా లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కోచింగ్ నిర్వహణకు ప్రత్యేకమైన షెడ్డును ఏర్పాటు చేసి ఫ్యాన్లు, లైట్లు, దోమతెరలు వంటి సౌకర్యాలు కల్పించారు. పాఠశాల భవన మేడపైన ఖాళీగా ఉన్న తరగతులను, ఆపై భాగంలో ప్రత్యేక తరగతులను ఏర్పాటుచేసి అక్కడ సౌకర్యాలు కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతుల నిర్వహణకు వచ్చే అభ్యర్థులకు ఏటువంటి ఇబ్బంది కలక్కుండా ప్రత్యేకమైన టాయిలెట్లను ఏర్పాటు చేశారు.

**నిష్ణాతులతో బోధన**

తరగతుల నిర్వహణకు సంబంధించి నాలుగు రోజులు సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, మరో మూడు రోజులు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతున్నాయి. సబ్జెక్టులు వారీగా నిష్ణాతులైన అధ్యాపకులతో శిక్షణ ఇప్పించారు. ప్రధానంగా అవనిగడ్డ ప్రగతి కోచింగ్ నిర్వాహకులు పూర్ణ ఆధ్వర్యంలో అధ్యాపకులు, హైదరాబాదు, విశాఖపట్నం చెందిన అధ్యాపకులు, స్థానిక అధ్యాపకులు బోధన చేశారు. అంతేకాదు అభ్యర్థులందరికీ అంటే స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటిలకు రూ.15 లక్షలు విలువ గల ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అందజేశారు. రోజువారి పరీక్షలు, ప్రతివారం గ్రాండ్ పరీక్షలు వంటివి నిర్వహించి ఎప్పటికప్పుడు ప్రతిభావంతులను బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.

**ఉచిత భోజనాలు సైతం**

శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఫౌండేషన్ ద్వారా ఉచిత భోజనాలు టిఫిన్లు వంటివి ఏర్పాటు చేశారు. మూడు రోజులు పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సమయాల్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం నాన్ వెజిటేరియన్ భోజనం లేదా బిర్యాని, సాయంత్రం టిఫిన్, బాదంపాలు, టీ వంటివి ఏర్పాటు చేశారు. సాయంత్రం జరిగే తరగతులు సమయంలో మాత్రం టిఫిన్, బాదంపాలు, టీ వంటివి అందించారు. ప్రతి వంటకాలు వేడివేడిగా రుచిగా, నాణ్యతగా తయారుచేసి వడ్డించడంతో ప్రతి ఒక్కరూ సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడికక్కడే వండి పెట్టిన రోజులు ఎక్కువే. ఒక్క మాటలో చెప్పాలంటే అభ్యర్థులందరూ మా ఇంటి కన్నా రామానాయుడు సార్ ఏర్పాటు చేస్తున్న భోజనాలు, టిఫిన్లే రుచికరంగా ఉంటున్నాయని చెప్పారు.

**మంత్రి రామానాయుడుకి జన్మంతా రుణపడి ఉంటాం**

డీఎస్సీ పరీక్షలో విజేతలు కావడానికి పూర్తి సన్నద్ధంగా, సంతృప్తిగా ఉన్నారు. దట్ ఇజ్ రామానాయుడు.. ఈ ఆనందం ఆయన చలవే అంటూ శిక్షణ పొందిన 800 మంది అభ్యర్థులు వారి కుటుంబ సభ్యులు కొనియాడుతున్నారు. మంత్రి రామానాయుడుకు జన్మంతా రుణపడి ఉంటామని చెబుతున్నారు. శిక్షణ పూర్తి అయిన సందర్భంగా ఈనెల14వ తేదీ ముగింపు సభ ఏర్పాటు చేశారు. ఈ సభ ప్రత్యేకత ఏంటంటే.. మంత్రి రామానాయుడుకి, ప్రగతి సంస్థ అధిపతులకు కృతజ్ఞతలు చెప్పడానికి శిక్షణ పొందిన అభ్యర్థులు యోచిస్తుంటే .. ఆల్ ది బెస్ట్, బెస్ట్ అఫ్ లక్ చెప్పడానికి మంత్రి ఏర్పాటు చేయమని తన అనుచరులకు సూచించారు. మొత్తం మీద పాలకొల్లులో బుధవారం డీఎస్సీ అభ్యర్థుల శిక్షణ ముగింపు సమావేశం జరగనుంది.





# కేశినేని నానిని సీబీఐ విచారించాలి : కొలికపూడి

**● లిక్కర్ స్కాంను కేశినేని నాని డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నాడని మండిపాటు**



విజయవాడ (చైతన్యరథం): మాజీ ఎంపీ కేశినేని నాని అక్రమాలపై సీబీఐ డైరెక్టర్‌కు లేఖ రాస్తున్నామని తెలుగుదేశం తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ తెలిపారు. కేశినేని నాని అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని సీబీఐ అధికారులను కోరుతామని అన్నారు. ఉద్దేశ పూర్వకంగా కేశినేని నాని బ్యాంకు రుణం ఎగ్గొట్టాడని ఆరోపించారు. గత పదేళ్లు ఎంపీ పదవిని అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరానికి కేశినేని నాని పాల్పడ్డారని విమర్శలు చేశారు. ప్రజా జీవితంలో ఉన్నా నేతలు మాట్లాడే మాటలను, వ్యక్తిగత వ్యాపార విషయాలను ప్రజలు గమనిస్తారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ చెప్పారు. కేశినేని నాని... కేశినేని శివనాథ్‌ను విమర్శిస్తే చూస్తు ఊరుకోమని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ హెచ్చరించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మెడికల్ క్యాంపులు, జాబ్ మేళాలు, అన్నా కాంటీన్‌లు, చాలా సేవా కార్యక్రమాలను కేశినేని శివనాథ్ చేశారని గుర్తుచేశారు. ఇలాంటి మంచి వ్యక్తిపై విమర్శలు చేస్తూ లిక్కర్ స్కాంను కేశినేని నాని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. ఒక కంపెనీ పెట్టి రుణం తీసుకుని బ్యాంకుని కేశినేని నాని మోసం చేశారని ఆరోపించారు. మళ్లీ ఆ కంపెనీ పేరు మార్చి తన దగ్గర పని చేసే ఇద్దరినీ డైరెక్టర్లుగా కేశినేని నాని పెట్టారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ఆరోపణలు చేశారు. ఆదాయాన్ని డైవర్ట్ చేసి ఆంధ్ర క్యాంటీన్ ప్రైవేట్ లిమిటెడ్ అని కూతుర్ల పేరుతో పెట్టి అక్కడ మోసం చేశారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ విమర్శించారు. ఏదొక సంస్థను అడ్డం పెట్టుకుని ఆర్థిక నేరాలకు కేశినేని నాని పాల్పడ్డారని ఆరోపించారు. గత పదేళ్లు రాజకీయ పదవిని అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు. బ్యాంక్ పేరు, బ్యాంక్ వివరాలు, షెల్ కంపెనీల వివరాలు అన్ని చూపిస్తున్నాం కాబట్టి పూర్తి స్థాయి విచారణ జరపాలని సీబీఐ అధికారులను కోరారు. రెండుసార్లు టికెట్ ఇచ్చినా కేశినేని నాని టీడీపీకి వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. రాజకీయాల్లో లేను అంటూనే ఒక రాజకీయ ఏజెండాతో లిక్కర్ స్కాం విషయాన్నీ పక్క దారి పట్టిస్తున్నారని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ఆరోపించారు. గత పదేళ్లలో ఏనాడైనా కేశినేని నాని విజయవాడ అభివృద్ధి గురించి మాట్లాడరా అని ప్రశ్నించారు. వెనుకబడిన ప్రాంతాల్లో కేశినేని శివనాథ్ పర్యటిస్తున్నారని తెలిపారు. తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో యువతకు కేశినేని శివనాథ్ ప్రోత్సహం అందిస్తున్నారని అన్నారు. కేశినేని నాని ఇప్పటికైనా విమర్శలు మాని నైతిక విలువ కాపాడుకోవాలని హితవు పలికారు. ఎన్టీఆర్ జిల్లాలో 7 మంది శాసన సభ్యులు ఈ 11 నెలల్లో కేశినేని శివనాథ్ చేసిన అభివృద్ధి ఏంటో చెబుతామని అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు కేశినేని నాని పదేళ్లలో ఏం చేశారని శ్రీనివాస్ ప్రశ్నించారు.

# ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు ఆద్యుడు ఎన్టీఆర్ : ఎంపి కేశినేని శివనాథ్

**● పటమట ఎన్టీఆర్ సర్కిల్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన**




విజయవాడ (చైతన్యరథం): ప్రజా సంక్షేమ పథకాలకు ఆద్యుడు నందమూరి తారక రామారావు అని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ అన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని చూస్తేనే యువతతో పాటు తాము కూడా ఎంతో స్ఫూర్తిని, ప్రేరణను పొందుతామని అన్నారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని ఎన్టీఆర్ సర్కిల్ ను రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన జరిగింది. విజయ వాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని అన్నారు. నందమూరి తారక రామారావు సినిమా రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా మకుటం లేని మహారాజుగా వెలుగొందారని అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీని సైతం గడగడ లాడించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చేలా చేశారని అన్నారు.ఎంతో మంది ప్రధాన మంత్రుల నియామకంలో ఎన్టీఆర్ కీలకపాత్ర పోషించారని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ ప్రాంతానికి వెళ్లినా ఎన్టీఆర్ విగ్రహం లేని ప్రాంతం లేదని అన్నారు. అలాంటి మహానుభావుడిని మనం అందరం గౌరవించుకోవాలని అన్నారు. 20 సంవత్సరాల క్రితం పటమట ఎన్టీఆర్ సర్కిల్లో నిర్మాణం చేశారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ సర్కిల్ ను ఆధునికీకరణ చేయాలని స్థానిక ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నిర్ణయించారని అన్నారు. అందులో భాగంగా ఇప్పుడు రూ.20 లక్షల వ్యయంతో ఎన్టీఆర్ సర్కిల్ ను పూర్తిస్థాయిలో ఆధునికీకరణ పనులను చేపట్టామన్నారు. విజయవాడ నగరంలో ఒక సుందరమైన ప్రాంతంగా ఎన్టీఆర్ సర్కిల్ ను తీర్తిదిద్దుతామని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.

**ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ...** ఎన్టీఆర్ అంటేనే ఒక బ్రాండ్ అని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీ ఆర్ అని అన్నారు. 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పటమట ఎన్టీఆర్ సర్కిల్ ను ఆధునికికరణ చేయాలని నిర్ణయించామని అన్నారు. ఆ పనులను ఇప్పుడు ఎంపీ కేశినేని శివనాథ్ చేతుల మీదగాప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. ఎన్టీఆర్ విగ్రహం చూస్తేనే తమకు స్ఫూర్తి, ప్రేరణ కలుగుతాయని అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన రెండు రూపాయల కిలో బియ్యం, పక్కా గృహ నిర్మాణం, ఫించను పథకాలను ఇప్పుడు దేశం మొత్తం అమలు చేస్తున్నాయని అన్నారు. అలాంటి మహానుభావుడు విగ్రహాన్ని పటమట ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు చేయడం, ఇప్పుడు ఆధునికీకరణ పనులు ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

# అర్హులందరికీ అన్నదాత సుఖీభవ : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): అర్హులైన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని అందజేస్తామని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం గన్నవరం ఎండిఓ కార్యాలయంలో వ్యవసాయ, విద్యుత్ శాఖ, డ్రైనేజీ డిపార్ట్మెంట్ అధికారులతో అయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్నదాత సుఖీభవ పథకం అర్హులైన రైతులందరికీ అందించేలా అధికారులు జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గన్నవరం నియోజకవర్గంలో అర్హులైన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. రుతుపవనాలు ఇప్పటికే అండమాన్ నికోబార్ దీవులని తాకటంతో ఈ ఏడాది మన రాష్ట్రంలో ముందుగానే వర్షాలు కురిసే అవకాశం ఉందని దీంతో ఖరీఫ్ సీజన్ ముందుగానే మొదలవుతుందన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు కొరత లేకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ముందస్తుగా వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో విద్యుత్ శాఖ వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల నివారణ చర్యలను చేపట్టాలని వంగిపోయిన స్తంభాలను, కిందకు వేలాడతీగలను సరిచేయాలని ఆదేశించారు.

# శివాపురం ప్రమాదంలో కూలీల మృతిపట్ల చీఫ్ విప్ జీవీ తీవ్ర దిగ్భ్రాంతి

**●వినుకొండ ఆస్పత్రిలో క్షతగాత్రును పరామర్శించిన జీవీ, ఎరిక్షన్‌బాబు, మక్కెన, ఆర్డీవో**



వినుకొండ(చైతన్యరథం): వినుకొండ మండలం శివాపురం వద్ద జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో నలుగురు వ్యవసాయ కూలీలు మృతిచెందడం పట్ల చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే హుటాహుటినా ఆస్పత్రికి వచ్చిన ఆయన క్షతగాత్రులను పరామర్శించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని, వారికి వర్తించే ప్రభుత్వ పథకాల ద్వారా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో వినుకొండ మండలం శివాపురం వద్ద రెండు వాహనాలు ఢీకొనడంతో ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. బొప్పాయి వాహనంలో ఉన్న కూలీల్లో ముగ్గురు ఘటనాస్థలిలో మృతి చెందగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు చనిపోయారు. మృతులు, బాధితులు ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లికి చెందిన వ్యవసాయ కూలీలు. వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో క్షతగాత్రులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ఆస్పత్రికి వెళ్లిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం బాధ్యుడు గూడూరి ఎరిక్షన్ బాబు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఆర్డీవో మధులత మృతదేహాలను సందర్శించి సంతాపం ప్రకటించారు. అనంతరం చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు వేగంగా స్పందించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ కూడా స్పందించి ఫోన్ చేశారని, సహాయక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని, అలాగే తనకు కూడా సమాచారం అందించారన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికి కేంద్ర ప్రభుత్వం తరపున కూడా రూ.1.50 లక్షల చొప్పున సాయం అందుతుందని చెప్పారన్నారు. మృతుల కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు జీవీ ఆంజనేయులు చెప్పారు. ఆర్డీవో మధులత మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన బాధితులకు ఉన్నత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి వైద్యం సాయం కావాలన్నా తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం బాధ్యుడు గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, అధికారులు ఆస్పత్రికి వచ్చి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారని తెలిపారు. ఈ ప్రమాదాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు వెల్లడించారు.

# ల్యాండ్ రికార్డ్ డిజిటలైజేషన్‌పై రెండు రోజుల వర్క్ షాప్

**● భారత గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గుంటూరులో జరగనున్న కార్యక్రమం**

**● పాల్గొననున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని**



గుంటూరు (చైతన్యరథం) : జాతీయస్థాయిలో జరుగుతున్న కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ వర్క్ షాప్ ఈసారి గుంటూరు కేంద్రంగా జరగబోతుంది. గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రయత్నం కారణంగా ఈ వర్క్ షాప్ రెండు రోజులు పాటు గుంటూరులో జరగబోతుంది. వివరాల్లోకి వెళితే... దేశంలోని ప్రతీ పౌరుడికి ఆధునిక సాంకేతికతతో కూడిన భూ రికార్డులను అందించడమే చేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుంది. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ ఆధునికీకరణ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా ఉద్దేశించి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ రెండు రోజుల వర్క్ షాప్‌ను ప్రజల ముందుకు తీసుకురానుంది. కాగా గ్రామీణ అభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ తీసుకున్న ప్రత్యేక చొరవతో గుంటూరులో చేపడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాగా గుంటూరులోని స్థానిక ఐటిసి వెల్కమ్ హోటల్లో మే నెల 15, 16వ తేదీల్లో ఈ వర్క్ షాప్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఏపీ రెవెన్యూ ప్రత్యేక ప్రధాన సెక్రటరీ జయలక్ష్మి, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రటరీ మనోజ్ జోషి, వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఇతర అదనపు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, డైరెక్టర్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

# సింహపురి గొంతులో వీపీఆర్ అమృతధార

**- ఒకే రోజు 5 వాటర్ ప్లాంట్లు ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి**

నెల్లూరు, (చైతన్యరథం): ఎంతో ఉన్నత ఆశయంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వీపీఆర్ అమృతధార వాటర్‌ప్లాంట్ల ప్రారంభోత్సవం జాతరను తలపిస్తోంది. ఒకే రోజు ఐదు వాటర్ ప్లాంట్లను ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి ఉదయగిరి మండలం వెంకట్రావుపల్లిలో వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం అంటే తనకు అమితమైన ప్రేమ అని తెలిపారు. ఈ నియోజకవర్గ నుండే మొట్టమొదటిసారి వీపీఆర్ అమృతధారను ప్రారంభించానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని రానున్న



రోజుల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు వస్తాయని తెలిపారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో అధికంగా ఫ్లోరైడ్ సమస్య ఉందని దీనిని అధిగమించాలంటే సోమశిల జలాల ద్వారా ఇంటింటికీ కొళాయి అందించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, బిజెపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు ఎల్వీ రమణారెడ్డి తుమ్మల కిరణ్ కుమార్ ఎస్ కే రియాజ్ సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి సత్తెనపల్లి శ్రీరాములు బొజ్జ నరసింహులు నల్లపోగు రాజా జనసేన రవీంద్రబాబు బీజేపీ నాయకులు నారాయణరెడ్డి వెంకటస్వామి ఎంపీటీసీ సభ్యులు ప్రకాష్ గానుగపెంట ఓబుల్ రెడ్డి బాలకృష్ణారెడ్డి టీడీపీ నాయకులు రామలక్ష్మణుడు తదితరులు ఉన్నారు.



రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అమరావతి సచివాలయంలో మంగళవారం భేటీ అయ్యారు. దేగపూడి - బండేపల్లి కాలువ నిర్మాణం, సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికీకరణ, కండలేరు ఎడమ కాలువ తదితర పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. లస్కర్ల సమస్యల పరిష్కారంపైనా మంత్రి రామానాయుడితో చర్చించారు.

## ముస్లిం సోదరులకు ఏ కష్టమొచ్చినా ముందుంటా

**ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టీకరణ**

ధర్మవరం, (చైతన్యరథం): ముస్లింల అస్తిత్వానికి ఎక్కడ ప్రమాదం ఉన్నా.. అక్కడ నేనుంటానని ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. తన ఇష్టదైవం ఆంజనేయస్వామి అని అలాగే అల్లాను కూడా ఆరాధిస్తానని స్పష్టం చేశారు.

ధర్మవరం సమీపంలో ఆదివారం జరిగిన సంఘటనపై శ్రీరామ్ స్పందించారు.

ముస్లిం సోదరుల పట్ల దురుసుగా వ్యవహరించిన వారు ఎవరైనా చర్యలు తీసుకోవాలని చెప్పామన్నారు. కొందరు విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తుంటారన్నారు. వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంఘటన జరిగిన వెంటనే పోలీసులతో మాట్లాడానన్నారు. ఇందులో ఎవరున్నా చర్యలు తీసుకోవచ్చని.. పూర్తిగా సహకరిస్తామని చెప్పామని వెల్లడించారు. తాను ఇంత వేగంగా స్పందించడం కూడా కొందరికి నచ్చకపోయి ఉండొచ్చన్నారు. బహుశా వారు అనుకున్న విధంగా ఈ గొడవ ముందుకు సాగలేదన్నారు. పోలీసులు ఎంతో సంయమనంతో వ్యవహరించారన్నారు.

## ఆ నవ్వులేంటీ... ఆ కేకలేంటీ .. ఇక మారవా జగన్‌రెడ్డీ....!

**మాజీమంత్రి సోమిరెడ్డి అసహనం**

నెల్లూరు, (చైతన్యరథం): జగన్ రెడ్డి వైఖరిపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వ్యవహారం చూస్తుంటే మంది మార్బలంతో ఎన్నికల ప్రచారానికి వెళ్లినట్టుగా ఉందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరసైనికుడి కుటుంబ సభ్యులను పరామర్శించే సమయంలో ఆ నవ్వులేంటి.. సీఎం సీఎం అంటూ ఆ కేకలేంటీ అని అసహనం వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ధోరణి చాలా వింతగా ఉందన్నారు. ప్రజలు తిరస్కరించి 11 సీట్లకు పరిమితం చేసి ఏడాదవుతున్నా ఆయనలో కొంచెమైనా మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు.

## బధిరులకు వినికిడి యంత్రాల పంపిణీ

కోవూరు, చైతన్యరథం): ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వ కృత్రిమ అవయవాల సంస్థ ఆలింకో కొడవలూరు మండల వాసులకు వినికిడి యంత్రాలు మంజూరు చేసింది. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఎమ్మెల్యే నివాసంలో కొడవలూరు మండలం రెడ్డిపాళెం, మానేగుంట పాడు గ్రామాలకు చెందిన బధిరులైన పిండి తిరుపతయ్య, రుద్రకోట క్రిష్ణయ్య, మాల కొండయ్యలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వినికిడి యంత్రాలు అందచేశారు.



## మంత్రులు బీసీ, సత్యకుమార్‌లను కలిసిన

**కొత్త చైర్మన్లు డాక్టర్ జెడ్ శివప్రసాద్, మాలేపాటి**

నెల్లూరు, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ఆథారిటీ చైర్మన్‌గా డాక్టర్ జెడ్ శివ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మాలేపాటి సుబ్బానాయుడు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ల చైర్మన్లుగా నియమితులైన సందర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వెంట ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళి కన్నబాబు ఉన్నారు.



# పేదలపాలిట పెన్నిధి సీఎం చంద్రబాబు

కావలి, (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి ప్రదాత చంద్రబాబు పేదలపాలిట పెన్నిధి అని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కొనియాడారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రూ, 3,78,53,633 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశామని వెల్లడించారు. 18 మంది లబ్ధిదారులకు 19,94,427 రూపాయల చెక్కులు అందజేశారు. నమోదు



చేసుకున్న నెల రోజుల్లోనే సీఎం సహాయనిధి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదన్నారు. త్వరలో మీడియా మిత్రులకు అధికారుల ఆమోదంతో ప్రభుత్వ స్థలంలో సొంత నిధులతో ప్రెస్ క్లబ్ నిర్మించి ఇస్తానన్నారు. త్వరలో మీడియా మిత్రులకు ఇంటి స్థలం కేటాయిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వీడియో ముసుగులో పైలాన్ ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షిస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



వెంకటగిరి, (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వెంకటగిరి నియోజకవర్గంలోని పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆరుగురికి 4 లక్షల 80 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మంగళవారం అందజేశారు.

# సమష్టికృషితో నుడా అభివృద్ధి

**వీసీ, జేసీ కార్తీక్ వెల్లడి**

నెల్లూరు, (చైతన్యరథం): టీం వర్క్‌తో నుడాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని జాయింట్ కలెక్టర్, నుడా వీసి కార్తీక్ వెల్లడించారు. వీసీగా అదనపు బాధ్యతలు తీసుకున్న అనంతరం తొలిసారి అయన కార్యాలయానికి వచ్చారు. చైర్మన్ ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనుమతులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. మంత్రులు, చైర్మన్, కలెక్టర్ సహకారంతో నుడా అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. లేవుట్స్ సందర్శనకు వెళ్లి ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్లాట్స్ తయారు చేద్దామన్నారు. అనధికార లేవుట్స్ వేసిన వాటిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రభుత్వ లేవుట్స్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెంచుతున్నట్లు వివరించారు. చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నిరంతరం పని చేసే నాయకుడన్నారు. నుడా అభివృద్ధి కోసం ఎక్కువ సమయం కేటాయిస్తానని వివరించారు. చైర్మన్ కోటంరెడ్డి మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ కార్తీక్ వైస్ చైర్మన్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నుడా సెక్రెటరీ పెంచల్ రెడ్డి, టీపీఓ హిమ బిందు, డీఈ మనోహర్‌రెడ్డి, ఏఓ ఈశ్వర్‌రావు, అకౌంట్స్ ఆఫీసర్ హేమలత పాల్గొన్నారు.



# నిరుద్యోగ రహిత రాష్ట్రం కోసం చంద్రబాబు, లోకేష్ కృషి

**ఇండస్ట్రియల్ హబ్‌గా కోవూరు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

బుచ్చిరెడ్డిపాళెం, (చైతన్యరథం): రాష్టంలో నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందించారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని సిద్దార్థ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంస్థ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జాబ్ మేళాకు హాజరైన యువతకు దిశా నిర్దేశం చేస్తూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వమే స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా నెల్లూరు జిల్లా యువతకు ఉపాధి కల్పించే దిశగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో కోవూరు నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తానన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు మెగా జాబ్ మేళాలు నిర్వహించి 2 వేలకు పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. తన విజయం కోసం నిస్వార్థంగా పని చేసిన యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ దేవలెప్మెంట్ అధికారి ఖయ్యూం ఖాన్, సెట్నల్ అధికారి నాగేశ్వరరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి వినయ్ కుమార్, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీహరి టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, ఎంవీ శేషయ్య, కోడూరు కమలాకర్ రెడ్డి, టంగుటూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రామగిరిలో వైసీపీకి తిరుగులేని దెబ్బ

### ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ సమక్షంలో టీడీపీలోకి ముగ్గురు ఎంపీటీసీలు



రాప్తాడు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని రామగిరి మండలంలో వైసీపీకి తిరుగులేని దెబ్బ తగిరింది. గతంలో సభ్యులు గైర్హాజరుతో వాయిదా పడ్డ ఎంపీపీ ఎన్నికకు మరోసారి నోటిఫికేషన్ వెలువడనుంది. వచ్చే గురువారం నోటిఫికేషన్, 19న ఎన్నిక జరిగే అవకాశం ఉంది. అయితే ఈలోపే వైసీపీకి ఆ పార్టీ ఎంపీటీసీలు గట్టి స్ట్రోక్ ఇచ్చారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సమక్షంలో ముగ్గురు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వెంకటాపురంలో వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పేరూరు-1 ఎంపీటీసీ కరియన్న, పేరూరు-2 ఎంపీటీసీ భారతీ, మాదాపురం ఎంపీటీసీ సంపత్ తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రస్తుతం రామగిరి మండలంలో మొత్తం పది ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఒకరు చనిపోయారు. మిగిలిన 9 మందిలో ఒకరు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎంపీటీసీ ఉండగా తాజాగా మరో ముగ్గురు ఎంపీటీసీలు ఆ పార్టీలో చేరడంతో ఎంపీపీ ఎన్నిక ఉత్కంఠ రేపుతోంది. మరో ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీలో చేరితే కచ్చితంగా ఎంపీపీని టీడీపీ కైవసం చేసుకునే అవకాశం ఉంది. అయితే వైసీపీ తీరుతో మొదటి నుంచి విసిగిపోయిన ఆ పార్టీ ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ప్రకాష్ రెడ్డి ఎంపీపీ ఎన్నిక సమయంలో వారిని క్యాంపులకు తరలించి నిర్బంధించారు. ఇదే విషయాన్ని తాజాగా పార్టీలో చేరిన ఎంపీటీసీలు కూడా స్పష్టం చేశారు. తాము వైసీపీ తీరుతో విసిగిపోయామని. తమ రాజకీయ మనుగడ రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి పరిటాల సునీతతోనే సాధ్యమనే నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు చెప్పారు. రెండు నెలల క్రితం జరిగిన ఎంపీపీ ఎన్నిక విషయంలో ప్రకాష్ రెడ్డి ఎంపీటీసీలందరినీ క్యాంపులకు తరలించి ఎన్నిక జరగకుండా చేశారు. పైగా పరిటాల సునీత వారిని బలవంతంగా తీసుకెళ్లారని ప్రచారం చేశారు. అయితే ఇప్పుడు ఎంపీపీ ఎన్నిక నోటిఫికేషన్ ముందే ఆ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీటీసీలు తెలుగుదేశం పార్టీలో చేరడంతో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. నియోజకవర్గ అభివృద్ధి కోసం తమతో కలిసి పని చేసేందుకు ఎవరు వచ్చినా ఆహ్వానిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు.

# ఇంటికొక పారిశ్రామిక వేత్త తయారుకావాలి

### పరిశ్రమలతోనే ఉపాధి అవకాశాలు

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): ఇంటికొక పారిశ్రామికవేత్త ను తయారుచేద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం కప్పల బండ సమీపంలో ఏపిఐఐసి ఆధ్వర్యంలో సూక్ష్మ ,చిన్న మధ్యతరహా పరిశ్రమల వాడను కలెక్టర్ టీఎస్ చేతన్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి సమీపంలోని కప్పలబండ పారిశ్రామికవాడలో 104 ఎకరాలలో రూ 154 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, 2014 నుంచి 2018 వరకు అప్పటి టిడిపి ప్రభుత్వం హయాంలో కప్పల బండ వద్ద 104 ఎకరాలు సేకరించి పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ పాలనలో పారిశ్రామిక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా తయారైంది అన్నారు. జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ, పరిశ్రమలు వస్తె మన ప్రాంతం అభివృద్ధి చెంది ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఈ పారిశ్రామిక వేత్తలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ ఏపిఐఐసి, డీఐసి అధికారులు ఎంపిపి రమణారెడ్డి, టిడిపి కన్వీనర్ రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి పాల్గొన్నారు.



# ముగిసిన జాబ్ మేళా

### ఉద్యోగం పొందిన వారికి నియామక పత్రాలను అందజేసిన మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం గా జాబ్ మేళా నిర్వహించగా దాదాపు 60 కంపెనీలు వచ్చాయి. 1023 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు అందులో 425 మంది ఎంపిక కాగా ఎంపికయిన వారికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత నియామక పత్రాలు అందచేసి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఆసరాగా సీఎం సహాయనిధి

### చెక్కులను అందజేసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట

కదిరి, (చైతన్యరథం): నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆసరాగా నిలుస్తోందని కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ పేర్కొన్నారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిఉంటారని అన్నారు. పట్టణంలోని ఆర్ ఆండ్ బీ వసతిగృహంలో కదిరి నియోజకవర్గానికి చెందిన 18మందికి మంజూరయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్అందజేశారు. లబ్ధిపొందిన వారిలో ఈ.అశోక్ కుమార్ 40,000 రూపాయలు, పి.నిర్మలా 1,62000, బి.తులసమ్మ 1,01000 , టి. ఫౌజాన్ 59,995, కోటిరెడ్డి 2,28,323, బి. రసిక 25,584, ఎస్. గౌతమి 30,227, నారాయణ.ఆర్ 41,200, పి.అమీర్ 40,000, ఖాదర్ వలి.వి 80,250, కే. చోహిత 3,99,734, వి.నాగేశ్వర 60,000, జి. రవిశేఖర్ రెడ్డి 33,000, ఓ.పద్మావతిమ్మ 61,572, నస్రుద్దీన్ ఖాన్ 67,941, వై చిన్నయ్య 60,786. సి.లక్ష్మయ్య 35,600, జి.కృష్ణ రెడ్డి 1,05,452 ఉన్నారు. మొత్తం 16,32,664 రూపాయల విలువైన చెక్కులు అందజేశారు.



# అనంత టీడీపీ అధ్యక్షుడికి అభినందనలు

అనంతపురము, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ విధేయులకు ఎప్పుడు అండగా ఉంటుందని మరోసారి రుజువైందని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిరాయితీ గౌస్ మొద్దీన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్గా టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ఎన్నికపై గౌస్ మొద్దీన్ హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న తదితర టీడీపీ నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుల్లె రామకృష్ణ, పప్పూరు లక్ష్మీనారాయణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఊరిలో పరిశ్రమలు పెట్టండి

### రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

### రొద్దంలో 59.37 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు భూమిపూజ

### ఎంఎస్ఎంఈ పార్కులతో ప్రతి ఇంటి నుంచి ఓ వ్యాపారవేత్త సీఎం చంద్రబాబు లక్ష్యం

### జగన్ హయాంలో పారిశ్రామికంగా కుంటుపడిన ఏపీ

పెనుకొండ/రొద్దం, (చైతన్యరథం): 'ఎక్కడెక్కడో పరిశ్రమలు ఏర్పాటు చేసే బదులు సొంతూరులో కంపెనీలు పెట్టండి.. మన ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వాములవ్వండి.. మన యువతకు ఉద్యోగిలిచ్చి... రాష్ట్రానికి, దేశానికి ఆదాయం వచ్చేలా సహకరించండి' అని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, యువతకు్ట బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నారని మంత్రి తెలిపారు. రొద్దంలో 59.37 ఎకరాల్లో ఏర్పాటు చేయబోతున్న ఎంఎస్ఎంఈ పార్కుకు మంత్రి సవిత మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీని పారిశ్రామిక హబ్గా సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా యువతను వ్యాపారవేత్తలుగానూ తీర్చిదిద్దే మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు, ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి దశలో 50 పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రొద్దంలో 59.37 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**తొలి దశలో 20 ఎకరాల్లో...**

రొద్దం ఎంఎస్ఎంఈ పార్కులో తొలి దశలో 20 ఎకరాల్లో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. 115 పరిశ్రమలకు ఏడు సెంట్లు చొప్పున భూ కేటాయింపులు చేస్తున్నట్లు వెల్లడించారు. రూ.7 కోట్లతో రోడ్లు, కాలువలు, వీధిదీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**సొంతూర్లో పరిశ్రమలతో బహుళప్రయోజనాలు**

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. ముఖ్యంగా రాయలసీమను రతనాల సీమగా తీర్చిదిద్దడానికి అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఒకవైపు రాయలసీమలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూనే, మరో వైపు సాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్కులను తమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. కియా లాంటి అంతర్జాతీయ పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లా రూపురేఖలే మారిపోయాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, యువత ఎక్కడో పరిశ్రమలు ఏర్పాటు చేసే బదులు, సొంతూర్లోనే కంపెనీలు ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్కులు ఎంతగానో దోహదపడతాయన్నారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల అక్కడి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ఇతర ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటు వల్ల వచ్చే ఆదాయం అక్కడి ప్రభుత్వాలకు, ప్రజలకు ఉపయోగపడతుందన్నారు. స్థానికంగా పరిశ్రమల ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి ఆదాయం స్థానిక ప్రజలకు, ప్రభుత్వానికి లభ్యమవుతుందన్నారు.



**చంద్రబాబు రాకతో పారిశ్రామిక రంగానికి ఊతం**

గత వైసీపీ ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేసిందని మంత్రి సవిత మండిపడ్డారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా అడ్డుకున్నారని, ఉన్న పరిశ్రమలను రాష్ట్రం నుంచి బయటకు పంపించేశారని అన్నారు. జే ట్యాక్స్ చెల్లించాలంటూ పారిశ్రామిక వేత్తలను వేధించారని, ఫలితంగా ఏపీలో పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. దీనివల్ల ఉద్యోగాల్లేక యువత రోడ్డున పడ్డారని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు మరోసారి అధికారంలోకి రావడంతో, పారిశ్రామిక రంగానికి ఊతమొచ్చిందని తెలిపారు. ఎందరో బడా పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొస్తున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నుదుటి సిందూరం తుడిచిన వారిని..

# నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం



- మన బలగాల శక్తి, సామర్థ్యాలకు శాల్యూట్
- పాక్‌ను చావుదెబ్బ తీసిన త్రివిధ దళాలు
- ప్రపంచమంతా మార్మోగుతున్న ఆపరేషన్ సిందూర్
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో ప్రధాని మోదీ ఉద్వేగపూరిత ప్రసంగం



ఆదంపూర్: ధర్మ రక్షణ కోసం ఆయుధం పట్టడం మన విధానమని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారత్ మాతాకీ జై నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్ బేస్‌ని సందర్శించిన సందర్భంగా జవాన్లను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. భారత్ మాతాకీ జై అంటూ ప్రసంగం ప్రారంభించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎంతగా ప్రశంసించినా తక్కువే. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ సైనికులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ధ్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మారుమోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. మీ పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం ప్రపంచమంతా మార్మోగుతోంది. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.... మన విధానం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు.

భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను ఆయన వెన్ను తట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మీరు గురిచూసిన కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. భారత త్రివిధ దళాలు పాక్ సైన్యాన్ని మట్టి కరిపించాయని చెప్పారు. పాక్ సైన్యానికి స్పష్టమైన సందేశం ఇచ్చామన్నారు. పాక్‌లో ఎక్కడైనా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని వివరించారు.

ఇది గౌతమ బుద్ధుడితోపాటు గురుగోవింద్ సింగ్ తిరుగాడిన నేల. శత్రువులు మన బలగాలకు సవాలు విసిరామన్న సంగతి మర్చిపోయారు. మన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సమష్టిగా పాక్ సైన్యాన్ని మట్టికరిపించాయి. భారత్ పై పన్నాగాలు పన్నితే తమ విధ్వంసాన్ని కొనితెచ్చుకోవడమేనని ఉగ్రగురువులు గ్రహించారు. మన సైనిక శక్తి పాక్‌కు నిద్రపట్టనివ్వడం లేదు. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలను మన క్షిపణులు, డ్రోన్లు అత్యంత కచ్చితత్వంతో ఢీకొన్నాయి. పాక్ విషయంలో మన లక్ష్మణ రేఖ చాలా స్పష్టంగా ఉంది. ఉగ్రదాడికి కచ్చితమైన బదులు ఉంటుంది.

ఆపరేషన్ సిందూర్ విషయంలో మ్యాన్ పవర్, మెషిన్ పవర్ మధ్య, త్రివిధ దళాల మధ్య సమన్వయం అద్భుతం. పాక్ ఎంత ప్రయత్నించినప్పటికీ, మన వైమానిక స్థావరాలు, రక్షణ మౌలిక సదుపాయాలకు ఎలాంటి హాని కలిగించకుండా కాపాడుకున్నాం. కేవలం 15 నిమిషాల్లో సరిహద్దుల ఆవల శక్తులను భగ్నం చేశామని చెప్పారు. భారత్ సైన్యం దాడితో శత్రువు డీలా పడిపోయిందన్నారు. ఎప్పుడు దాడి జరిగిందో కూడా కనిపెట్టలేక పోయిందని ప్రధాని మోదీ చెప్పారు. ఎంతో కచ్చితత్వంతో ఎంతో నైపుణ్యంతో చేసిన దాడి ఇదని ఆయన గుర్తు చేశారు. పౌర విమానాలను అడ్డు పెట్టుకుని పాక్ కుయుక్తులు పన్నిందని ప్రధాని మోదీ చెప్పారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. భారత్ ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటుంది. కానీ దాడి జరిగితే శత్రువును తుదముట్టిస్తుందని మోదీ స్పష్టంగా హెచ్చరించారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌ను భారత్ ఏ మాత్రం ఉపేక్షించదని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు..వారి వెనుకున్నవారిని..భారత్ వేర్వేరుగా చూడదని తేల్చి చెప్పారు.

ఎస్-400 మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్ ముందు నిల్చొని ఆయన ఈ ప్రసంగం చేశారు. ఆదంపుర్లోని ఎస్-400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసుకున్న సంగతి తెలిసిందే. అదంతా అవాస్తవమని ప్రధాని ప్రపంచానికి తెలిసేలా చేశారు.

# ఎలాంటి పదవులూ స్వీకరించను



**- జస్టిస్ సంజీవ్ ఖన్నా**

న్యూఢిల్లీ: పదవీ విరమణ తరువాత ప్రభుత్వంలో ఎలాంటి అధికారిక పదవులు చేపట్టబోనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మంగళవారంతో ముగిసింది. సుప్రీంకోర్టులో చివరి రోజు బెంచ్ కార్యలాపాలు ముగిసిన తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జస్టిస్ ఖన్నా మీడియాతో మాట్లాడుతూ.. తదుపరి ఎటువంటి అధికారిక పదవులను చేపట్టనని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలోనే ఏదైనా చేయాలనుకుంటున్నానని చెప్పారు. మరోవైపు జస్టిస్ ఖన్నా పదవీ విరమణ నేపథ్యంలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది.

భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా గతేడాది నవంబర్ 11 బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాకు దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్. ఖన్నా సమీప బంధువు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జీగా నియమితులైన జస్టిస్ ఖన్నా.. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా ఉన్నతి పొందారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా, గత ఏడాది నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టారు.

### తదుపరి సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఈ నెల 14న బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నూతన సీజేఐతో ప్రమాణస్వీకారం చేయించనున్నారు. సీనియారిటీ పరంగా తన తర్వాత స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్ పేరును.. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా గతంలోనే సిఫారసు చేయడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 6 నెలలకు పైగా సీజేఐ పదవిలో కొనసాగనున్న జస్టిస్ గవాయ్.. నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు.

## ఆపరేషన్ సిందూర్‌పై..
## 70 దేశాల దౌత్యాధికారులకు బ్రీఫింగ్



న్యూఢిల్లీ: పాకిస్థాన్‌పై దౌత్యపరంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ ప్రయత్నిస్తోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాల లక్ష్యంగా మన సైన్యం ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. దీని గురించి రక్షణ నిఘా సంస్థ డీజీ లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా మంగళవారం 70 దేశాల దౌత్యాధికారులకు వివరించారు. లక్ష్యాల ఎంపిక ప్రక్రియ, భారత శక్తిసామర్థ్యాల ప్రదర్శన, తదితర అంశాలను తెలియజేశారు. భారత్‌కు వ్యతిరేకంగా ప్రత్యర్థులు చేసిన తప్పుడు ప్రచారాన్ని, దానివల్ల ప్రాంతీయ స్థిరత్వంపై పడే ప్రభావాన్ని విశదీకరించారు. అలాగే ఆ తప్పుడు సమాచారాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్న తీరును వెల్లడించారు. ఉగ్ర ముఠాలకు అండగా ఉంటూ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పింది. 'ఆపరేషన్ సిందూర్‌తో శత్రుదేశాన్ని అన్నివిధాలుగా దెబ్బతీసిన భారత్.. ఇప్పుడు దాయాదిపై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే పలు దేశాల దౌత్య అధికారులకు కేంద్రం ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది. ఢిల్లీలోని రక్షణశాఖ కార్యాలయంలో మధ్యాహ్నం ఈ కీలక భేటీ జరిగింది. ఇక, బుధవారం కేంద్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. భద్రతాపరంగా అనుసరించాల్సిన వ్యూహాలు, సైనిక సన్నద్ధతపై చర్చించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. మరోవైపు విదేశాంగ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులతోనూ 'ఆపరేషన్ సిందూర్ వివరాలను కేంద్రం పంచుకోనుంది. మే 19వ తేదీన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ శశిధరూర్ నేతృత్వంలో సమావేశం జరగనుంది. ఇందులో విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. 'సిందూర్ వివరాలను సభ్యులకు వెల్లడించనున్నారు.

## అండమాన్‌ను తాకిన నైరుతి పవనాలు

న్యూఢిల్లీ: మండే ఎండలతో అల్లాడుతున్న సమయంలో చల్లని కబురు వచ్చేసింది. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతానికి చేరినట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. రుతుపవనాల ఆగమనం దృష్ట్యా గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని పేర్కొంది.

రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులంతటితో పాటు దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ వెల్లడించింది. మే 27 నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే.

సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. అలా జరిగితే 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం మళ్లీ ఇప్పుడే అవుతుంది. ఆ ఏడాది మే 28నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

మన దేశంలో 52 శాతం నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40 శాతం దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీ తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

# బ్యాన్ తుర్కియే..!

**- ఆ దేశం నుంచి యాపిల్స్ దిగుమతి ఆపేసిన పూణె వ్యాపారులు**




పూణె: పాకిస్థాన్లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టగా... ఆ సమయంలో పాకిస్థాన్‌కు తుర్కియే అనుకూలంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. దీంతో తుర్కియేలోని ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై మనదేశంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. బాయ్‌కాట్ తుర్కియే.. అంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా 'బ్యాన్ తుర్కియే' అంటూ పలువురు వ్యాపారులు కూడా ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను విక్రయించేందుకు నిరాకరిస్తున్నారు.

పాక్‌తో ఉద్రిక్త పరిస్థితుల వేళ దేశంలో బాయ్‌కాట్ తుర్కియే నినాదం ఊపందుకుంది. ఈ క్రమంలో తాజాగా పుణెలోని వ్యాపారులు కూడా ఆ దేశం యాపిల్స్‌ను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్లో అవి కనిపించకుండా పోతున్నాయి. స్థానికులు కూడా ఇతర ప్రదేశాల నుంచి దిగుమతయ్యే పండ్లను తీసుకుంటున్నారు.

పుణె మార్కెట్లో తుర్కియే యాపిల్స్ సీజన్ టర్నోవర్ రూ.1000 నుంచి 1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా, దీంతో వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌కు సహాయం చేసిందనే కారణంతో ఆ దేశ ఉత్పత్తులను కొనేందుకు మన దేశ వ్యాపారులు ఇష్టపడడం లేదు. టర్కీ నుంచి యాపిల్స్ కొనడం ఆపేస్తున్నామని పుణెలోని యాపిల్ ట్రేడర్స్ తెలిపారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఇరాన్ తదితర ప్రాంతాల నుంచి ఇకపై యాపిల్స్ కొనుగోలు చేస్తామని తెలిపారు. ఇది, ఆర్థికంగా నష్టం కలిగించే నిర్ణయమే అయినా, దేశానికి, సైన్యానికి మద్దతుగా నిలవాల్సిన బాధ్యత తమపై ఉందని చెబుతున్నారు. అలాగే టర్కీకి అధికంగా వెళ్లే టూరిస్టులలో భారతీయులు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. టర్కీకి యాపిల్స్ ఎగుమతి, టూరిజం ద్వారానే అధిక సంపద చేకూరుతుంది. అందులో భారత్‌ది మెజారిటీ వాటా.

# పశ్చిమాసియా టూర్‌లో పెద్దన్న

## - మందీ మార్బలంతో ట్రంప్ 4 రోజుల పర్యటన



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా సౌదీ అరేబియాకు చేరుకొన్నారు. ఆయనకు యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ స్వాగతం పలికారు. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టిన తొలి పెద్ద పర్యటన ఇదే. దీనిలో భాగంగా ఆయన సౌదీ, యూఏఈ, ఖతార్‌ను సందర్శించనున్నారు. నేటి ఉదయం ఆయన విమానం రియాద్‌కు చేరుకొంది. ట్రంప్ వెంట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్, ఇంధనశాఖ మంత్రి క్రిస్ రైట్ ఉన్నారు. పశ్చిమాసియా పర్యటన నాలుగు రోజులపాటు జరగనుంది.

ట్రంప్ కోసం ఏర్పాటు చేసిన విందులో పలు కంపెనీల సీఈవోలు పాల్గొననున్నారు. వీటిల్లో అమెజాన్, ఎన్విడియా, ఓపెన్ ఏఐ, ఉబర్, కోకాకోలా, గూగుల్, బోయింగ్ సీఈవోలు ఉంటారు. దీనికి టెస్లా సారథి మస్క్ కూడా హాజరుకానున్నారు. తాను తుర్కియేకు కూడా వెళ్లే అవకాశం ఉన్నట్టు ట్రంప్ స్వయంగా వెల్లడించారు. ఈనెల 15 నుంచి ఉక్రెయిన్, రష్యా మధ్య చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పుతిన్, జెలెన్‌స్కీతో నేరుగా చర్చించే అవకాశాలున్నాయి.

### విమానం తాత్కాలికంగా బదిలీనే..

తనకు ఖతార్ రాజకుటుంబం అత్యంత విలువైన బోయింగ్ 737 విమానం గిఫ్ట్ ఇవ్వనుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నారు. మరోవైపు ఆ బహుమతి తీసుకోవడం అనైతికం.. అన్న అంశాన్ని ఆయన కొట్టిపారేశారు. దాదాపు 400 మిలియన్ డాలర్ల విలువైన విలాసవంతమైన విమానాన్ని కానుకగా అందించనున్నట్లు ప్రచారం మొదలైంది. దీనిని ఎయిర్ ఫోర్స్ వన్ కింద వాడుకోవాలని ట్రంప్ ఆలోచిస్తున్నారు. ఇప్పటి వరకు అమెరికా అధ్యక్షులకు అందిన అత్యంత విలువైన బహుమతి ఇదే కావొచ్చు. దీనిని స్వీకరించడంపై వచ్చిన విమర్శలను తోసిపుచ్చారు.

"అంత ఉదారంగా ఖతర్ రాజకుటుంబం ఇచ్చే బహుమతిని వద్దనడానికి నేను మూర్ఖుడిని కాదు" అని పశ్చిమాసియా పర్యటనకు వెళ్లే ముందు వ్యాఖ్యానించారు. చివర్లో దీనిని ప్రెసిడెన్షియల్ లైబ్రరీకి ఇచ్చేస్తానన్నారు. వ్యక్తిగత అవసరాలకు వాడుకొనే ఉద్దేశం లేదని తేల్చిచెప్పారు. మరోవైపు ఖతార్ ప్రతినిధి మాత్రం తాము విమానం ఇస్తున్నట్టు జరుగుతున్న ప్రచారం సరికాదన్నారు. తాత్కాలికంగా ఓ విమానాన్ని బదిలీ చేసే అంశం మాత్రమే చర్చల్లో ఉందని వెల్లడించారు.

# లుంగీలోనే హమీద్ పరారీ

## బంగ్లాదేశ్‌ను విడిచిన మాజీ అధ్యక్షుడు



బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కుప్పకూలిన తర్వాత ఆ పార్టీ నేతలు దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే హసీనా దేశం విడిచి భారత్‌లో తలదాచుకున్న సంగతి తెలిసిందే. మిగతా నాయకులు తాత్కాలిక ప్రభుత్వంలో అనేక కేసుల్లో చిక్కుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్ తాజాగా దేశం విడిచి పారిపోయినట్టు వార్తలు వస్తున్నాయి. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఆయన థాయిలాండ్ విమానం ఎక్కినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. అవామీ లీగ్ విద్యార్థి విభాగం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన హమీద్ తొలుత ఎంపీగా ఎన్నికయ్యారు. 2013నుంచి 2023 మధ్య హసీనా ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రెండుసార్లు అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. అయితే, గతేడాది ఆగస్టులో విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారి హసీనా ప్రభుత్వం కూలిపోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం అవామీ లీగ్ హయాంలో ఆందోళనకారులపై దాడులు, హత్యల ఆరోపణలపై దర్యాప్తు మొదలైంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరిలో మాజీ అధ్యక్షుడు హమీద్‌పై హత్య కేసు నమోదైంది. అప్పటినుంచి అజ్ఞాతంలో ఉన్న 81 ఏళ్ల హమీద్ గతవారం ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి థాయ్ ఎయిర్వేస్ విమానం ఎక్కినట్లు కథనాలు వచ్చాయి. ఆయన వెంట సోదరుడు, బావ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఎయిర్‌పోర్టులో ఆయన దృశ్యాలు బయటకు వచ్చాయి. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో లుంగీలో ఉన్న హమీద్ విమానాశ్రయానికి వచ్చినట్లుగా అందులో ఉంది.

దీంతో యూనస్ ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. ఇప్పటికే కొంతమంది పోలీసు అధికారులను సస్పెండ్ చేశారు. మరికొందరిని బదిలీ చేసినట్లు తెలుస్తోంది. కాగా.. ఆయన వైద్య చికిత్స నిమిత్తం థాయ్ వెళ్లినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. అయితే, విచారణ నుంచి తప్పించుకునేందుకే దేశం విడిచి పారిపోయినట్లు రాజకీయ ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా.. అవామీ లీగ్ పార్టీని నిషేధిస్తూ బంగ్లాదేశ్ ప్రభుత్వం సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. అవామీ పార్టీ, దాని నాయకులపై ప్రత్యేక ట్రైబ్యునల్ విచారణ పూర్తయ్యేవరకు నిషేధం కొనసాగుతుందని తెలిపింది.

# జిహాదీల నరమేధం

## - వందమంది సైనికులు, కార్మికులు మృతి

పశ్చిమ ఆఫ్రికాకు చెందిన బుర్కినా ఫాసోలో అల్‌ఖైదా అనుబంధ జిహాదీలు నరమేధం సృష్టించారు. ఈ ఘటనలో వందమందికి పైగా మరణించినట్టు సమాచారం. మృతుల్లో ఎక్కువ మంది సైనికులు, కార్మికులు, స్థానికులున్నారు. కీలకమైన సైనిక స్థావరం, ఎంతోకాలంగా ముట్టడిలో ఉన్న కీలక పట్టణం డజిబో సహా పలు ప్రాంతాల్లో జిహాదీలు దాడులకు పాల్పడినట్లు ఒక ఎయిడ్ వర్కర్ వెల్లడించారని అంతర్జాతీయ మీడియా పేర్కొన్నాయి.

"బుర్కినాఫాసో వైమానిక దళాన్ని చెదరగట్టేందుకు జిహాదీలు ఒకేసారి ఎనిమిది ప్రాంతాల్లో దాడులు చేశాయి. డజిబో ప్రాంతంలో ప్రధానంగా ఆ దాడులు జరిగాయి" అని తెలిపాయి. అల్‌ఖైదా అనుబంధ జేఎన్‌ఐఎం గ్రూప్.. సాహెల్ ప్రాంతంతో అత్యంత చురుగ్గా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆదివారం జరిగిన నరమేధానికి బాధ్యత ప్రకటించుకుంది. 23 మిలియన్ల జనాభా కలిగిన బుర్కినా ఫాసో సైనిక పాలనలో మగ్గుతోంది. సాహెల్ ప్రాంతంలో నెలకొన్న తీవ్ర అనిశ్చితి కారణంగా నిత్యం రగులుతోంది. 2022లో జరిగిన తిరుగుబాట్లతో ఆ దేశంలో సగభాగంకంటే ఎక్కువ ఇతర గ్రూపుల అధీనంలోకి వెళ్లిపోయింది. ఆ దేశ ప్రభుత్వంపైనా తీవ్ర విమర్శలు ఉన్నాయి. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని హత్యలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చిలో ఇక్కడి సొలెంజో పట్టణ సమీపంలో పులనీ జాతికి చెందిన దాదాపు 100 మంది పౌరులను ప్రభుత్వ బలగాలు, దాని అనుకూల వాలంటీర్లు కాల్చిచంపినట్లు హ్యూమన్ రైట్స్ వాచ్ సంస్థ ఇటీవల వెల్లడించింది. ఇక్కడి ప్రాంతంలో పులనీ జాతికి చెందిన ప్రజలే ఎక్కువగా ఉంటారని, ఈ నేపథ్యంలోనే వారిని లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వ బలగాలు ఈ దారుణ ఘటనకు పాల్పడినట్లు బాధితులు, సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వీడియోల ద్వారా తెలుస్తోందని హ్యూమన్ రైట్ వాచ్ వెల్లడించింది. అయితే దీనిని ప్రభుత్వం ఖండించింది. ఇది దుష్ప్రచారమని, సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ఫొటోలు వివిధ వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని పేర్కొంది.



# అమెరికా వస్తువులపై ఇవీ సుంకాలు

## - డబ్ల్యుటీవోకు సమాచారమిచ్చిన భారత్



అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థకు వెల్లడించింది. ముఖ్యంగా భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రత్యేకమైన అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి.. దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది. అమెరికా విధించిన టారిఫ్‌ల కారణంగా.. 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని భారత్ తప్పుపట్టిన విషయం తెలిసిందే. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. క్రూడ్ స్టీల్ తయారీలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ రంగంపై ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం పడనుంది. ఈనేపథ్యంలో భారత్ ప్రపంచ వాణిజ్య సంస్థ వద్ద ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించడంతో ఇరుదే శాల మధ్య వాణిజ్య ఘర్షణ పెరుగుతోందనడానికి సంకే తంగా నిలిచింది. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూఢిల్లీ- వాషింగ్టన్ అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్నవేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించేందుకు భారత్ చాలా రాయితీలను ఈ డీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది.

# మా సైనికులు 11మంది చనిపోయారు

## నష్టాల లెక్కలు విప్పుతున్న పాకిస్థాన్



భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో తనకు జరిగిన నష్టాలను పాక్ మెల్లగా వెల్లడిస్తోంది. తాజాగా 11మంది సైనికులు మరణించగా.. మరో 78మంది తీవ్రంగా గాయపడ్డారని తెలియజేసింది. ఇక పాకిస్థాన్ వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది మృతి చెందారని.. వీరిలో స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్ కూడా ఉన్నట్టు తెలిపింది. భారత్ చేపట్టిన ఆపరేషన్‌లో 40మంది పౌరులు చనిపోగా.. 121మంది గాయపడినట్లు పేర్కొంది. ఈమేరకు ఆ దేశ సైన్యానికి చెందిన డీజీ ఐఎస్పీఆర్ ఓ ప్రకటనలో వెల్లడించింది. పాక్ ఆర్మీ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌధరీ.. తమ దేశ ఎయిర్ఫోర్స్, నేవీ అధికారులతో కలిసి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. "భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణల్లో మన వాయుసేనకు చెందిన యుద్ధ విమానం స్వల్పంగా ధ్వంసమైంది" అని వెల్లడించారు. అయితే, ఆ నష్టం ఏ స్థాయిలో ఉందనే విషయంపై పూర్తి వివరాలను ఆయన బయటపెట్టలేదు. మరోవైపు భారత వాయుసేనకు చెందిన ఎయిర్ మార్షల్ ఏకే భారతి ఇటీవల మీడియా బ్రీఫింగ్స్‌లో మాట్లాడుతూ తాము పాక్ యుద్ధ విమానాలను కూల్చేసినట్టు ధ్రువీకరించారు. అయితే.. ఆ శకలాలు పాకిస్థాన్లోనే పడిపోయినట్లు చెప్పారు. కూలిపోయిన విమానం పాక్‌కు చెందిన మిరాజ్ కావచ్చని రక్షణరంగ నిపుణులు చెబుతున్నారు.



## సెట్స్‌లోకి పవర్ తుఫాన్!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇపుడు చేస్తున్న అన్ని సినిమాల్లోకీ భారీ హైప్ ఉన్న చిత్రం "ఓజి". దర్శకుడు సుజీత్‌తో చేస్తున్న ఈ చిత్రానికి ఎనలేని హైప్ అనౌన్స్ చేసిన రోజు నుంచీ నెలకొంది. సోషల్ మీడియాలోనూ మేకర్స్‌నుంచి ఏ చిన్న అప్డేట్ వచ్చినా కూడా అది సెన్సేషన్‌గానే మారుతుంది. చాలా కాలం తర్వాత మేకర్స్ షూటింగ్‌ని పునః ప్రారంభం చేయగా ఇపుడు ఫైనల్‌గా ఆంధీ సెట్స్‌లో అడుగు పెట్టేందుకు సమయం ఆసన్నమైనట్టుగా తెలుస్తుంది. రేపు మే 14నుంచి హైదరాబాద్‌లో పవర్ స్టార్ సెట్స్‌లో అడుగు పెట్టనున్నట్టుగా తెలుస్తుంది. ఇలా తన పోర్షన్ షూటింగ్ మొత్తాన్ని జూన్ 10 నాటికి కంప్లీట్ చేసేయాలని షెడ్యూల్ ప్లానింగ్ అట. మొత్తానికి పవర్ తుఫాన్ మళ్లీ సెట్స్‌లోకి రాబోతుండడం అభిమానులను ఎగ్జైట్ చేస్తుంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణం వహిస్తోంది.






## సౌండ్ పెంచిన 'జై హనుమాన్'

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుల్లో ప్రశాంత్ వర్మ ఒకరు. ఆయననుంచి వచ్చిన "హనుమాన్"కు మన తెలుగు ఆడియెన్సేకాదు, పాన్ ఇండియా లెవెల్ ఆడియెన్స్ మెస్మరైజ్ అయ్యారు. దీనికి సీక్వెల్‌గా జై హనుమాన్‌ని కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టితో చేస్తున్నాడు. ఈ సినిమాపైనా భారీ అంచనాలున్నాయి. అయితే ఈ చిత్రాన్ని టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే. మరి ఇపుడు ఈ చిత్రానికి మరో బిగ్ ఎడిషన్ దక్కింది. లేటెస్ట్‌గా ఈ సినిమా కోసం బాలీవుడ్ బిగ్ ప్రొడ్యూసర్ భూషణ్ కుమార్ రావడం జరిగింది. వరల్డ్ వైడ్‌గా భూషణ్ కుమార్ సమర్పణలో చిత్రం విడుదల కానున్నట్టుగా వార్తలు కన్ఫర్మ్ అయ్యాయి. సో దీనితో జై హనుమాన్ రీసౌండ్ గట్టిగానే ఉండేలా ఉందని చెప్పాలి. ఇక ఈ అవైటెడ్ చిత్రం అతి త్వరలోనే షూటింగ్‌ని ఫుల్‌ఫ్లెడ్జ్‌గా మొదలు పెట్టుకోనుంది.

## బ్లో అప్



శ్రీనిధి శెట్టి



## సలార్.. ఓటీటీలోనూ అదే ఊపు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా శృతిహాసన్ హీరోయిన్‌గా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన భారీ చిత్రం "సలార్". ప్రభాస్ నటించిన బిగ్ ప్రాజెక్ట్ ఓటీటీలో విడుదలయ్యాక ఇక్కడ కూడా సెన్సేషనల్ రెస్పాన్స్‌ని అందుకుంది. మెయిన్‌గా హిందీ వెర్షన్‌లో అయితే సలార్ నెంబర్ 1గా ట్రెండ్ అవుతూ ఉండడం విశేషం. ఇదివరకే హాట్ స్టార్‌లో ఈ చిత్రం ఏకంగా ఏడాదిపాటుగా ట్రెండ్‌లో కొనసాగి బిగ్గెస్ట్ రికార్డు సెట్ చేస్తే.. ఇపుడు ఏకంగా 450 రోజులు పాటుగా ఇండియా వైడ్ టాప్ 10 ట్రెండింగ్ సినిమాల్లో ఒకటిగా కొనసాగుతూ ప్రభంజనం సృష్టించిందని చెప్పాలి. మరి మొత్తానికి సలార్ హిందీ వెర్షన్‌కి ఓటిటిలో ఎలాంటి ఆదరణ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందించగా హొంబళే ఫిల్మ్స్ నిర్మించారు.



## వరుస హిట్లతో ప్రదీప్..

తమిళ దర్శకుడు కమ్ హీరో ప్రదీప్ రంగనాథన్ వరుస సక్సెస్‌లతో దూసుకెళ్తున్నాడు. ఆయన నటించిన 'లవ్ టుడే' బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ చిత్రంగా నిలిచింది. ఇక రీసెంట్‌గా నటించిన 'డ్రాగన్' కూడా బ్లాక్‌బస్టర్ హిట్ అనిపించుకుంది. యూత్ మెచ్చే చిత్రాలతో ప్రదీప్ తన సత్తా చాటుతున్నాడు. ఇప్పటికే దర్శకుడు విఘ్నేష్ శివన్ డైరెక్షన్‌లో 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'లో నటిస్తున్న ప్రదీప్, మరో చిత్రం 'డ్యూడ్'లో కూడా నటిస్తున్నాడు. ఎల్ఐకె చిత్రంలో అందాల భామ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18న గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఈమేరకు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కూడా చేశారు. అటు 'డ్యూడ్' సినిమాను కీర్తిశ్వరణ్ డైరెక్ట్ చేస్తుండగా అందాల భామ మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను దీపావళి కానుకగా రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. నెల రోజుల గ్యాప్‌లో రెండు చిత్రాలతో ప్రదీప్ తన సక్సెస్‌ను కంటిన్యూ చేయడం ఖాయమని ప్రేక్షకులు భావిస్తున్నారు.

## పొలిటీషియన్‌గా విద్యాబాలన్


డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి హీరోగా సినిమా రానుంది. నేటి రాజకీయాలు ప్రాధాన్యతగా సినిమా ఉండబోతుందని.. పైగా సినిమాలో పొలిటికల్ సెటైర్లు ఉంటాయని.. నేటి సమాజానికి తగ్గట్టు పూరి స్క్రిప్ట్ రెడీ చేశాడని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ హీరోయిన్ విద్యాబాలన్ ఓ కీలక పాత్రలో నటిస్తోందని, పైగా రాజకీయ నాయకురాలి పాత్రలో ఆమె కనిపిస్తారని తెలుస్తోంది. సహజంగా పూరి క్యారెక్టర్స్‌లో డెప్త్ ఉంటుంది. మరి రాజకీయాలపై ఎలాంటి పాత్రలు రాశాడో చూడాలి. అయితే, పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా వచ్చిన "డబుల్ ఇస్మార్ట్" ఆశించిన స్థాయిలో పాజిటివ్ టాక్ తెచ్చుకోలేక పోయింది. ముఖ్యంగా పూరి గత సినిమాలతో పోల్చుకుంటే.. ఈ సినిమాలో బలమైన కంటెంట్ మిస్ అయ్యింది అంటూ కామెంట్స్ వినిపించాయి. ఈ నేపథ్యంలో పూరి, విజయ్ సేతుపతి కోసం బలమైన కథను రాశాడట. మరి ఈ సినిమాతో పూరి ఏ రేంజ్ హిట్‌ను అందుకుంటాడో చూడాలి.





## ఫుల్ యాక్షన్‌తో టీజర్ కట్

'ఎన్టీఆర్ -హృతిక్ రోషన్' కలయికలో రాబోతున్న మోస్ట్ వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్ 'వార్ 2'. ఆగస్టు 14 థియేటర్స్‌కి రాబోతుంది. ఇప్పటికే ప్రాజెక్టు భారీ బజ్‌ను సృష్టించింది. లేటెస్ట్ అప్ డేట్ ప్రకారం, హృతిక్ -ఎన్టీఆర్‌లపై ఓ పవర్ ఫుల్ టీజర్‌ను కట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ టీజర్‌లో భారీ యాక్షన్ విజువల్స్ ఉంటాయట. ఈ వార్తకు సంబంధించి అధికారిక అప్ డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా, మోస్ట్ వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్స్‌లో 'వార్ 2' ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది. పైగా ఎన్టీఆర్ -హృతిక్ రోషన్ కలయిక అనగానే ఆడియన్స్‌లో కూడా భారీగా అంచనాలు పెరిగిపోయాయి. ఇక సినిమాలో ఎన్టీఆర్ పాత్రపై ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తోంది. 90శాతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.



## సీక్వెల్స్ స్టార్ కార్తి?

కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ జెట్ స్పీడ్‌లో తన సినిమాలు కంప్లీట్ చేస్తూ వెళుతున్నాడు. రీసెంట్‌గా "హిట్ 3" క్లైమాక్స్‌లో కనిపించి క్రేజీ ట్రీట్‌ని ఆడియెన్స్‌కి అందించాడు. మరి కార్తీనుంచి అయితే మన ఇండియన్ సినిమా దగ్గర అత్యధిక సీక్వెల్స్ వచ్చేలా ఉన్నాయని చెప్పాలి. తాను హీరోగా నటిస్తున్న సీక్వెల్స్ చిత్రాలే ఖైదీ 2, సర్దార్ 2 చిత్రాలు ఉండగా వీటితో పాటిగా ఖాకీ-2 కూడా రానుందట. అలాగే యుగానికి ఒక్కడు సీక్వెల్‌లో కూడా తాను ఉండొచ్చు. వీటితోపాటుగా కంగువా-2లో కూడా కార్తీ కనిపించనున్నాడు. మరి వీటిలో కంగువా-2 సందేహమే కానీ మిగతా అన్నిటిలో కార్తీ ప్రెజెన్స్ ఉంటుంది. ఇలా హైయెస్ట్ సీక్వెల్ చిత్రాలు ఈ టాలెంటెడ్ హీరో నుంచి రానున్నాయని చెప్పొచ్చు.